ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

సోమవారం 14, జూలై 2025 16 పేజీలు



# ఫ్లవరింగ్" వెదురు బొంగులు..
# అమ్ముడు పోట్లే...

2వ పేజీలో...

## "ఫ్లవరింగ్" బొంగు వల్ల కార్పొరేషన్‌కు కోటి రూపాయలు నష్టం..
## డిపోలో నిల్వ ఉన్న "ఆరు లక్షల ఫ్లవరింగ్" వెదురు బొంగు...

సత్తుపల్లి జూలై 12 ప్రభాత వార్త : సత్తుపల్లి అభివృద్ధి కార్పొరేషన్ డిపోలో ఫ్లవరింగ్ ఎదురు బొంగులు అమ్మకాలకు నోచుకోక వర్షానికి తడిసి ఎండకి ఎండి డిపోలో మూలుగుతుంది. సత్తుపల్లి అటవీ అభివృద్ధి డివిజన్ పరిధిలోని 1979 80 సిరీస్ ప్లాంటేషన్లోని ఈ వెదురు బొంగులు ఫ్లవరింగ్ రావటంతో ఉన్నతాధికారుల ఆదేశాలు మేరకు అట్టి ప్లాంటేషన్ సిరీస్ లోని ఫ్లవరింగ్ బొంగులు నరకడం జరిగింది. పై సంవత్సరంలో నాటిన ప్లాంటేషన్లో అధికారుల లెక్కల ప్రకారం దాదాపు 33 లక్షల వెదురు బొంగులు నరికి డిపో కి తరలించారు.ఎఫ్ డి సి అధికారులు ఈ ఫ్లవరింగ్ బొంగులను గత ఏడాది అక్టోబర్ నుంచి ప్లాంటేషన్ నుంచి నరికి డిపోలకు తరలించి నప్పటికే ఈ బొంగులు అమ్మకాలు విషయంలో ఇప్పటివరకు దాదాపు 27 లక్షల మేరకు ఎదురు బొంగులు ప్రతి నెల నిర్వహించే వేలం పాటలు ద్వారా అమ్మకాలు జరిగినట్లు అధికారులు లెక్కలు బట్టి తెలుస్తోంది.



## రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం
# జోడెడ్ల లాగా పనిచేస్తుంది



2వ పేజీలో...

రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డివెల్లడి


# శ్రీ రాజరాజేశ్వరి ఫెర్టిలైజర్, ఫెస్టిసైడ్స్ & సీడ్స్

బచ్చోడు గ్రా॥ తిరుమలాయపాలెం మం॥ ఖమ్మం జిల్లా
GST : 36CMZPBO441D1Z8, H. No : 4-98/1

ఖమ్మం జిల్లా, తిరుమలాయపాలెం మండలం బచ్చోడు గ్రామంలో ఖమ్మం టూ కాకరవాయి రోడ్డులో ఆదివారం రోజున శ్రీ రాజరాజేశ్వరి ఫెర్టిలైజర్, ఫెస్టిసైడ్స్ & సీడ్స్ దుకాణం ప్రారంభించారు.



ప్రొ॥ బి. నరేష్
సెల్ : 8500997136, 9505436250





# మొదటి పండు నీకే..
# అటవీ అమరుడా...

## శ్రీనివాస్ స్తూపం వద్ద అధికారుల సమక్షంలో నివాళులు
## అమరుడు ఆశయాన్ని నెరవేర్చిన జర్నలిస్ట్..

చంద్రుగొండ ప్రభాతవార్త : చంద్రుగొండ మండలంలో 2022 వ సంవత్సరంలో అటవీ శాఖ అధికారి రేంజర్ గా చలమల శ్రీనివాస్ విధులు నిర్వహిస్తున్న సమయములో ఎక్కువ సమయం ఫారెస్ట్ భూములు ఆక్రమణకు గురికాకుండా ఎట్లా కాపాడుకోవాలో..... అడివిలో ఉన్న చెట్లతో పాటు రైతుల చేలల్లో ఉన్న చెట్లను ఆఖరికి ఇళ్లలో ఉన్న చెట్లను సైతం నరకాలంటే రేంజర్ శ్రీనివాస్ పర్మిషన్ తీసుకొని తీరాల్సిందే అనే స్థాయికి చేరిన శ్రీనివాస్ కు మండలంలో మంచి పేరును తెచ్చి పెట్టింది. అదే స్థాయిలో ఉన్నత అధికారులు ఆయన సేవలను గుర్తించి ఉన్నత



స్థాయి అధికారుల చేతుల మీదుగా లెక్కలే నన్ని అవార్డులు మరియు ప్రశంస పత్రాలు అందుకు శ్రీనివాస రావు.... అటవీ అమరుడు చలమల శ్రీనివాస్ రావు పై ప్రభాత వార్త ప్రత్యేక కథనం.

2వ పేజీలో...







అక్షరమే ఆయుధంగా అవినీతిని ఎండగడుతూ సృజనాత్మకతతో ముందుకు సాగుతున్న వార్త 29వ వార్షికోత్సవం సందర్భంగా యాజమాన్యానికి, సిబ్బందికి హార్థిక

ఎ. వరప్రసాద్
మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ - వైరా

1. రోడ్డు పై జర భద్రం - లేదంటే నీ బతుకు ఛిద్రం
2. ఉరక లేసే నీ ఉత్సహం - అదుపు తప్పితే ప్రమాదం
3. రోడ్డు పై నీవు చేసే తప్పు - తోటి వారికి ముప్పు
4. రోడ్డు పై నిర్లక్ష్యం - చేరుస్తుంది నరకం
5. హెల్మెట్ ధరించండి - ప్రాణాన్ని కాపాడుకోండి
6. సీట్‌బెల్ట్ ధరించండి - క్షేమంగా గమ్యం చేరండి
7. జాగ్రత్తగా సాగాలి రోడ్డు ప్రయాణం - కొనసాగించాలి జీవిత ప్రమాణం

హెల్మెట్ లు ధరించండి



మరియు కార్యాలయ సిబ్బంది

# మొదటి పండు నీకే.. అటవీ అమరుడా...

## శ్రీనివాస్ స్తూపం వద్ద అధికారుల సమక్షంలో నివాళులు

## అమరుడు ఆశయాన్ని నెరవేర్చిన జర్నలిస్ట్....

**చంద్రుగొండ ప్రభాతవార్త** : చంద్రుగొండ మండలంలో 2022 వ సంవత్సరంలో అటవీ శాఖ అధికారి రేంజర్ గా చలమల శ్రీనివాస్ విధులు నిర్వహిస్తున్న సమయములో ఎక్కువ సమయం ఫారెస్ట్ భూములు ఆక్రమణకు గురికాకుండా ఎట్లా కాపాడుకోవాలో..... అడివిలో ఉన్న చెట్లతో పాటు రైతుల చేలల్లో ఉన్న చెట్లను ఆఖరికి ఇళ్లలో ఉన్న చెట్లను సైతం నరకాలంటే రేంజర్ శ్రీనివాస్ పర్మిషన్ తీసుకొని తీరాల్సిందే అనే స్థాయికి చేరిన శ్రీనివాస్ కు మండలంలో మంచి పేరును తెచ్చి పెట్టింది. అదే స్థాయిలో ఉన్నత అధికారులు ఆయన సేవలను గుర్తించి ఉన్నత స్థాయి అధికారుల చేతుల మీదుగా లెక్కలేనన్ని అవార్డులు మరియు ప్రశంస పత్రాలు అందుకు శ్రీనివాసరావు.... అటవీ అమరుడు చలమల శ్రీనివాస్ రావు పై ప్రభాత వార్త ప్రత్యేక కథనం.

మండలంలో పత్రిక విలేకరులతో కూడా అదే స్నేహ భావంతో మెలిగి వారు. ప్రెస్ మీట్ సమయంలో మీడియాతో మాట్లాడుతూ. తన ఆశయము అంతా ఒక్కటే ప్రతి ఒక్కరు చెట్లను నాటాలి అవి. బావి తరాల వారికి ఎంతో ఉపయోగపడుతుంది అంటూ ఉంటారు అందులోనే భాగంగానే 2022 సంవత్సరము దసరా పండగ సందర్భంగా మండలంలోని పత్రిక మిత్రుల కొందరికి ఆయన పండ్ల మొక్కలను బహుకరించి వీటిని మీ ఇంట్లో ఏదైనా అకేషన్ అనగా పుట్టినరోజున లేక పెళ్లి రోజు అయిన సరే. గుర్తు ఉండేలా నూతన వధూవరులతో నాటించి వాటిని పెంచి పెద్దది చేసి వాటి నుండి వచ్చే పండ్లను. తినేటప్పుడు తను గుర్తుకు వస్తాను అంటూ మామిడి మరియు సపోటా పండ్ల చెట్లను మీడియా మిత్రులకు అందజేసినాడు ఈ క్రమంలో చంద్రుగొండ వార్త రిపోర్టర్ రవికి మామిడి చెట్టును. సపోటా చెట్టు ఇవ్వగా అదే నెలలో తన తమ్ముడు కూతురు రమ్య కార్తీక్ 20/10/2022 వివాహము రోజున ఆ నవ వధూవరుల చేత గానుగుపాడు తన ఇంటి ఆవరణలో మామిడి చెట్టుతో పాటు సపోటా చెట్టును నాటించినారు కొన్ని రోజులకు మామిడి చెట్టు ఎండిపోగా సపోటా చెట్టు మాత్రమే ఉంది అని శ్రీనివాస్ తో పంచుకునే క్రమంలో శ్రీనివాస్ మాట్లాడుతూ. ఆ చెట్టును బ్రతికించాలి ఆ చెట్టుకు కాసిన మొదటి పండును... నేను ఉన్నా లేకున్నా నాకే ఇవ్వాలి అప్పుడే నేను




నమ్ముతాను అంటూ మాట్లాడిన... నెల రోజుల ఎవదిలోనే రాష్ట్రం మొత్తం ఉలిక్కిపడ్డ రోజు నవంబర్ 22/ 11/ 2022న చంద్రుగొండ మండలం బెండలపాడు అటవీ ప్రాంతంలో విధి నిర్వహణలో ఉన్న చలమల శ్రీనివాసరావును దారుణంగా గొత్తి కోయలు వేకోడవల్లతో హత్య చేసిన విషయము తెలిసిందే దీంతో అటవీ అమరుడు శ్రీనన్న ఆశయాన్ని ఎలాగైనా నెరవేర్చాలని ఆశతో అప్పటినుండి ఇప్పటివరకు సుమారు మూడు సంవత్సరాల లోనే ఇంట్లోనే నాటిన సపోటా చెట్టును పెంచి పెద్దది చేయడమే కాకుండా ఆ చెట్టుకు పండ్లు కాయడం ఆ చెట్టుకు మొదటిగా కాసిన పండు పంటకు రాగా. అమరుడికి ఆ పండును .... ప్రస్తుత ఫారెస్ట్ రేంజర్ ఎల్లయ్య తన సిబ్బందితో ప్రభాతవార్త రిపోర్టర్ రవి కలిసి బెండలపాడు అటవీ ప్రాంతంలో హత్యకు గురైన స్థలములో. ఏర్పాటు చేసిన చలమల శ్రీనివాసరావు స్తూపం వద్ద అడవి అధికారుల సమక్షంలో అమరుడు శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాలలు వేసి కొబ్బరికాయ కొట్టి ఆయనకి ఇష్టమైన పండును వాతావరణంలో కలుషితం కాకుండా మోదుగు ఆకుల లో పండును పెట్టి తన ఆశయాన్ని నెరవేర్చిన ప్రభాత ప్రతినిధిని అటవీ అధికారులు అభినందించినారు. ఒక అధికారిని ఇంతగా ఆరాధిస్తున్నారు. అంటే ఆ అధికారి గొప్పతనము అన్నారు .పత్రిక విలేకరులు అంటే అధికారుల ను ఇబ్బంది పడేలా వార్తలు వ్రాస్తుంటారు అంటూ అధికారులు కొందరు చెప్పుకుంటారు అలాంటి. వారిలో కూడా మీలాంటి నిజమైన జర్నలిస్టు ఉండటం చూస్తే ఆ అధికారులు పై ఉన్న విశ్వాసము.. దీన్ని మేమంతా కల్లారా చూస్తున్న నిజమేనా అనేలా ఉంది అంటూ ఏది ఏమైనా శ్రీనివాస్ ఈ లోకంలో భౌతికంగా లేకపోయినా ప్రజల గుండెల్లో ఉన్నాడు అనడానికి ఇదే నిదర్శనం ప్రత్యేక సాక్ష్యము అంటూ బావోద్వానికి ఫారెస్ట్ అధికారులు లోనైనారు















# ఫ్లవరింగ్" వెదురు బొంగులు.... అమ్ముడు పోట్లే...

## "ఫ్లవరింగ్" బొంగు వల్ల కార్పొరేషన్‌కు కోటి రూపాయలు నష్టం....

## డిపోలో నిల్వ ఉన్న "ఆరు లక్షల ఫ్లవరింగ్" వెదురు బొంగు...

**సత్తుపల్లి జూలై 12 ప్రభాత వార్త** : సత్తుపల్లి అభివృద్ధి కార్పొరేషన్ డిపోలో ఫ్లవరింగ్ ఎదురు బొంగులు అమ్మకాలకు నోచుకోక వర్షానికి తడిసి ఎండకి ఎండి డిపోలో మూలుగుతుంది. సత్తుపల్లి అటవీ అభివృద్ధి డివిజన్ పరిధిలోని 1979 80 సిరీస్ ప్లాంటేషన్లోని ఈ వెదురు బొంగులు ఫ్లవరింగ్ రావటంతో ఉన్నతాధికారుల ఆదేశాలు మేరకు అట్టి ప్లాంటేషన్ సిరీస్ లోని ఫ్లవరింగ్ బొంగులు నరకడం జరిగింది. పై సంవత్సరంలో నాటిన ప్లాంటేషన్లో అధికారుల లెక్కల ప్రకారం దాదాపు 33 లక్షల వెదురు బొంగులు నరికి డిపో కి తరలించారు.ఎఫ్ డి సి అధికారులు ఈ ఫ్లవరింగ్ బొంగులను గత ఏడాది అక్టోబర్ నుంచి ప్లాంటేషన్ నుంచి నరికి డిపోలకు తరలించి నప్పటికే ఈ బొంగులు అమ్మకాలు విషయంలో ఇప్పటివరకు దాదాపు 27 లక్షల మేరకు ఎదురు బొంగులు ప్రతి నెల నిర్వహించే వేలం పాటలు ద్వారా అమ్మకాలు జరిగినట్లు అధికారులు లెక్కలు బట్టి తెలుస్తోంది. డిపో మేనేజర్ గణేష్ తన సిబ్బంది సహకారంతో ప్రతి నెల వేలంపాటల ద్వారా చాయి శక్తుల ఇప్పటివరకు 27 లక్షలు వెదురు బొంగులు అమ్మకాలు జరిపినప్పటికీఇంకా డిపోలో ఈ ఫ్లవరింగ్ బొంగులు ఆరు లక్షలు మేరకు నిల్వ ఉండటం వర్షాలు కూడా ఇటీవల విపరీతంగా రావడంతో అట్టి బొంగులు తడిసి ఎండకు ఎండి దెబ్బ తినడం వల్ల వీటి విలువ దాదాపు కోటి రూపాయలు పై మేరకు ఉంటుందని అధికారులు లెక్కలు బట్టి తెలుస్తోంది. ఈ నిల్వ ఉన్న ఫ్లవరింగ్ వెదురు బొంగులు సకాలంలో అమ్మకాలు కాకపోవటం వల్ల అటవీ అభివృద్ధి సంస్థకు దాదాపు కోటి రూపాయలు పైమేరా నష్టం జరిగినట్లు అనధికార వర్గాల ద్వారా తెలిసింది. సహజంగా కార్పొరేషన్ డిపోలో ఉన్న వెదురు నిల్వ అక్టోబర్ నెల నుండి జనవరి లోపు లో సీజను దృష్ట్యా వ్యవసాయదారులు ఇతర రకాల వ్యాపారస్తులు ప్రతి నెల ఎఫ్ డి సి అధికారులు నిర్వహించే వేలంపాటలో పాల్గొని కొనుగోలు చేసి తీసుకెళ్తుంటారు. కానీ నేడు కొనుగోలుదారులు కి సీజను లేకపోయేటప్పుడికి ఈ బొంగులు కొనుగోలు చేయడానికి ఎవరు ముందుకు రాకపోయేటప్పటికి డిపోలో ఈ ఫ్లవరింగ్ బొంగులు వర్షాలకు తడుస్తూ ఎండకు ఎండుతూ మూలన పడి ఉన్నాయి. బొంగు వేలంలో 40 నుండి 50 రూపాయలు మేరా ధర పలుకుతుంది. ఈ మేరకు నిల్వ ఉన్న బొంగులు విలువ అటవీ అభివృద్ధి కార్పొరేషన్ కు దాదాపు కోటి రూపాయలు పై మేరకే నష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది.జిఎం స్కైలాబ్ వివరణ... సత్తుపల్లి అటవీ అభివృద్ధి కార్పొరేషన్ డిపోలో ఫ్లవరింగ్ వెదురు బొంగులు నిల్వ ఉన్న విషయంపై హైదరాబాద్ అటవీ అభివృద్ధి కార్పొరేషన్ జనరల్ మేనేజర్ జి స్కైలాబ్ ను ప్రభాతవార్త శనివారం వివరణ అడగ్గా ఈ బొంగులను సిర్పూర్ కాగజ్నగర్ పేపర్ బోర్డు వాళ్లు వచ్చిపరిశీలించి వెళ్లారని వారికి విక్రయిస్తామని చెప్పారు. దాదాపు ఆరు లక్షలు ఫ్లవరింగ్ బొంగులు వల్ల కార్పొరేషన్ కు కోటి రూపాయలు పై మేరకు నష్టం వాటిల్లుతుంది కదా అని అడగ్గా అన్ని బొంగులు లేవు కేవలం సెకండ్ క్లాసు కు చెందినవే మూడు లేదా నాలుగు లక్షలు వరకే ఉన్నాయని అన్ సీజన్ కావటం వల్ల వీటిని టన్నేజ్ లెక్క పై పేపర్ బోర్డు వారికి అమ్ముతామని జిఎం స్కైలాబ్ చెప్పారు.

# రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం జోడెడ్ల లాగా పనిచేస్తుంది

## రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డివెల్లడి

**నేలకొండపల్లి, జూలై 13 ప్రభాతవార్త:** రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం జోడెడ్ల లాగా ఇందిరమ్మ కాంగ్రెస్ ప్రభుత్వం నడిపిస్తోందని రాష్ట్ర, రెవెన్యూ గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ఆదివారం సుర్దేపల్లి, కొనాయిగూడెం, ఆరెగూడెం, మంగాపురం తండా గ్రామాలలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపనలు చేశారు. సుర్దేపల్లిపల్లి టూ బోదులబండ రోడ్డు పనులకు, కోనాయిగూడెం గ్రామంలో అంతర్గత రోడ్ల నిర్మాణ పనులకు, మంగాపురం తండా టూ నాచేపల్లి బిటి రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేసారు. అలాగే, ఆరెగూడెం గ్రామంలో ఇటీవల మృతి చెందిన స్వాతంత్ర సమరయోధురాలు కొమ్మినేని లక్ష్మీబాయమ్మ ఇంటికి ఆయన వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించి, సంతాపం తెలిపారు. మృతురాలు లక్ష్మీబాయమ్మ చిత్రపటం కు ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మార్గమధ్యంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆగి పెసర పంట పొలాలను పరిశీలించారు. రైతులతో ముచ్చటించారు. అలాగే, వరి నాట్లు వేస్తున్న కూలీలను కలిసి ఆయన వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జరిగిన సభల్లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు చెప్పిన వాటిని అమలు చేయడానికి రాష్ట్రంలో ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. గత పది సంవత్సరాలు పాలించిన వారు ప్రజలకు ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని ఆయన విమర్శించారు.రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగా 3 లక్షల 54 వేల రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమాన్ని ఈనెల 14న ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించబోతున్నట్లు ఆయన చెప్పారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు మాటలతో కాలయాపన చేసిందని ఆయన అన్నారు. నాలుగు విడతల్లో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తామని ఆయన చెప్పారు. ప్రభుత్వం ఏర్పడిన తరువాత అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు ఆయన చెప్పారు.ఆనాటి ప్రభుత్వం వరి వేస్తే ఉరి అంటే ఇందిరమ్మ ప్రభుత్వం రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిందని ఆయన చెప్పారు. ఇందిరమ్మ ప్రభుత్వం తొమ్మిది రోజుల్లోనే 9 వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాలో జమ చేసిందని ఆయన అన్నారు.కృష్ణా పరివాహక ప్రాంతంలో మంచి వర్షాలు పడ్డాయని,కృష్ణా జలాలు కూడా త్వరలోనే వస్తాయని ఆయ చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, జిల్లా,మండల కాంగ్రెస్ నాయకులు నెల్లూరి భద్రయ్య, శాఖమూరి రమేష్, కొడాలి గోవిందరావు, బొడ్డు బొందయ్య, బచ్చలకూరి నాగరాజు, వంగవీటి నాగేశ్వరరావు, రాయపూడి నవీన్, లక్కం ఏడుకొండలు, మామిడి వెంకన్న, రావెళ్ళ కృష్ణారావు, గుండా బ్రహ్మం, కడియాల శ్రీనివాసరావు, వల్లాల రాధాకృష్ణ, జెర్రిపోతుల అంజని, కడియాల నరేష్, మేళ్లచెరువు నాగేశ్వరరావు, గుడిబోయిన వెంకటేశ్వర్లు, జంగం లక్ష్మీనారాయణ, గరిడేపల్లి రామారావు పాల్గొన్నారు





# 42శాతం బీసీ రిజర్వేషన్లు 9వ షెడ్యూల్‌లో చేర్చాలి

బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం నల్లగొండ జిల్లా

చీఫ్ కోఆర్డినేటర్ నేలపట్ల చంద్రశేఖర్

**నల్లగొండ, ప్రభాతవార్త, జూలై 13:**42!! బీసీ రిజర్వేషన్లను 9వ షెడ్యూల్‌లో చేర్చాలని బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం నల్లగొండ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఆదివారం నల్లగొండ జిల్లా కేంద్రంలో బీసీ ఇంటలెక్చువల్స్ నల్లగొండ జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఫోరం రాష్ట్ర చైర్మన్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి.చిరంజీవులు ఆదేశాల మేరకు నల్లగొండ జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ నేలపట్ల చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలలో 42!! రిజర్వేషన్లకై కేబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ, న్యాయపరమైన చిక్కులు ఎదురవ్వకుండా వెంటనే కేంద్ర ప్రభుత్వం 9వ షెడ్యూల్‌లో చేర్చాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థలే కాకుండా విద్య, ఉద్యోగాలలో కూడా బీసీలకు 42!! రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలన్నారు. గత అనుభవాల దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం జీవో ద్వారా రిజర్వేషన్ లు నిలబడవని, వెంటనే కేంద్రం మీద ఒత్తిడి తీసుకొచ్చి రిజర్వేషన్ల అంశాన్ని చట్టబద్ధం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో బీసీలను ఆకర్షించేందుకు తాత్కాలికంగా తీసుకువచ్చే ఈ విధమైన



ఆర్డినెన్సులు కోర్టులో నిలవవని, బీసీ సంక్షేమం, రిజర్వేషన్లు పరిరక్షి ంచాలంటే 9 వ షెడ్యూల్ మాత్రమే శరణ్యమని అన్నారు. అలాగే బీసీ ల కోసం నిరంతరం పోరాడుతున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కార్యాలయంపై గూండాల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, దీనిని బీసీ సమాజంపై జరిగిన దాడిగా భావిస్తున్నామని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీసిఐఎఫ్ జిల్లా కోఆర్డినేటర్లు కాశయ్య గౌడ్, దొమ్మాటి అంజయ్య ప్రజాపతి, చామల చంద్రశేఖర్, ఆమంచి అంజయ్య, కంచనపల్లి షణ్ముఖాచారి, సిరసవాడ చంద్రం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## డి39 కాల్వ ద్వారా ఉదయ సముద్రం రిజర్వాయర్ నుండి సాగు నీటి విడుదల

ఇరిగేషన్ ఏఈ అలీం, వర్క్ ఇన్స్పెక్టర్ మంజుల వెల్లడి



**నల్గొండ రూరల్ మండలం జూలై 13, ప్రభాతవార్త:** నల్గొండ, తిప్పర్తి మండలాల్లో వరి, ఇతరత్రా పంటల సాగుకు ఉదయ సముద్రం రిజర్వాయర్ డీ39 కాలువ ద్వార ఇరిగేషన్ ఏఈ హాలీం, వర్క్ ఇన్స్పెక్టర్ మంజుల ఆదివారం స్థానిక రైతులతో కలిసి సాగునీటి విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డి39 కాల్వ కింద వ్యవసాయ సాగు చేస్తున్న రైతులు అభ్యర్థన మేరకు రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశాల మేరకు వరి, ఇతరత్రా పంటల సాగుకు ఆలస్యం అవ్వడంతో మంత్రి ఆదేశాల మేరకు సాగు నీటిని విడుదల చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఖాజీ రామారం మాజీ సర్పంచ్ షేక్ షబ్బీర్ బాబా మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమంతో పాటు, రైతు రాజ్యం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని, వారికి ఎల్లవేళలా కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటూ వారిని ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చందనపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు పెద్ది గోవర్ధన్, తిప్పర్తి మండల కాంగ్రెస్ నాయకులు పాశం జనార్దన్ రెడ్డి, రైతులు దూదిమెట్ల ఆంజనేయులు, సుంకరి ఎల్లయ్య, చింత లింగయ్య, దండంపల్లి సైదులు, కొప్పుల నరసింహ, గోలి కృష్ణ, బొడ్డుపల్లి రాజేష్, చింత రవి, కస్పరాజు రవి, వలిశెట్టి శ్రీను, పలు గ్రామాలకు చెందిన రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలనే రేవంత్ సంకల్పం చారిత్రాత్మకం

*హాలియా, ప్రభాతవార్త, జూలై 13:*

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలనే రేవంత్ సంకల్పం చారిత్రాత్మకం మని టేక్ ఎ ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు కట్టెబోయిన అనిల్ కుమార్ అన్నారు. ఆదివారం ఆయన నివాసం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీ లకి స్థానిక సంస్థ ఎన్నికల లో 42 శాతం అమలుకు తెలంగాణ పంచాయతీ చట్టం 2018 సెక్షన్ 243డీ (6) ఆర్డినేన్స్ ద్వారా సవరణ చేసిరిజర్వేషన్స్ అమలు చేయాలని కసరత్తు చేయడం అభినందించదగ్గ విషయమని రిజర్వేషన్స్ అమలులో కోర్టులో ఏమైనా న్యాయపరమైన సమస్యలు ఎదురైతే ఎదుర్కొనాడానికి అన్ని పార్టీలు సహకరించి బీసీ ల అభివృద్ధి కి సహకరించాలని కోరారు. ఈ



నెల 21 నుండి జరగనున్న పార్లమెంట్ సమావేశాలలో బీసీ రిజర్వేషన్స్ బిల్లును ఆమోదించి తిరిశి ప్రభుత్వం బీసీల పట్ల తన చిత్తశుద్దిని నిరూపించుకోవాలని అదే విధంగా బీసీ ల 42 శాతం రిజర్వేషన్ అంశాన్ని 9 షెడ్యూల్ లో చేర్చి ఆమోదించాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగం లో పొందుపరిచిన అంశం జనాభా ధమాషాల రిజర్వేషన్స్ అమలుకు తెలంగాణ లో బీసీ జనాభా 56 శాతం పై చిలుకు కావున కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న డిమాండ్ న్యాయపరమైనది అని తెలియజేశారు.

## విజయపురి టౌన్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న కిషన్ గుండెపోటు గుర్రై మృతి

*నాగార్జునసాగర్ ప్రభాతవార్త జూలై 13*



విజయపురి పోలీస్ స్టేషన్ లో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్న కిషన్ హఠాత్తుగా గుండెపోటుకు గురై మృతి చెందిన సంఘటన శనివారం చోటు చేసుకుంది విధి నిర్వహణకు వెళ్లేందుకు ఇంటి నుంచి బయలుదేరిన కిషన్ మార్గమధ్యలో గుండె నొప్పి రావడంతో తానే స్వయంగా సమీపంలోని కమల నెహ్రూ హాస్పిటల్ కి వెళ్లాడు. అయితే అక్కడ చికిత్స పొందుతూ. కొద్దిసేపటికే మృతి చెందినట్లు సమాచారం. ఈ సంఘటనతో విజయపురి పోలీస్స్టేషన్లో విషాదఛాయలు అలుముకున్నాయి

## బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు నల్లగొండ జిల్లా పర్యటనను విజయవంతం చేయాలి



**నల్లగొండ, ప్రభాతవార్త, జూలై 13 :** భారతీయ జనతా పార్టీ నూతన రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికై బాధ్యతలు స్వీకరించి మొట్ట మొదటిసారిగా సోమవారం సొంత ఉమ్మడి జిల్లాకు చెందిన మాజీ ఎమ్మెల్సీ ఎన్. రామచంద్ర రావు గారు నల్లగొండ జిల్లా కేంద్రంలో పర్యటించనున్నారని బిజెపి వన్ టౌన్ అధ్యక్షులు గద్దం మహేష్ కోరారు. బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీతో స్వాగతం తెలుపుతూ వారిని గౌరవ ప్రదంగా స్వాగతించేటందుకు పెద్ద ఎత్తున తరలిరావాలని అనంతరం చిన్న వెంక రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం లో పాల్గొనున్నారన్నారు. వారి సమక్షంలో బిజెపిలోకి పెద్ద ఎత్తున బిజెపిలో చేరికలు జరగబోతున్నాయని, బిజెపి, వివిధ మోర్చాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# నేరాలు-దారుణాలు

## కారు బుల్లెట్ ఢీ

**- ప్రమాదంలో వ్యక్తి మృతి**

**- ఆందోళన చేసిన కుటుంబ సభ్యులు**

ప్రభాతవార్త ఎర్రుపాలెం జూలై 13:



ఎర్రుపాలెం నుండి మధిర వెళ్లే రోడ్డు మార్గంలో పెగళ్లపాడు గ్రామ సమీపంలోని ఫ్లై ఓవర్ వద్ద కారు బుల్లెట్ ఢీకొ న్న ప్రమాదంలో బుల్లెట్ పై ఉన్న వ్యక్తి మృతి చెందాడు. స్థానిక ఎస్సై రమేష్ తెలిపిన వివరాలు మేరకు ఎర్రుపాలెం మండల పరిధిలోని మీనవోలు గ్రామానికి చెందిన నంద్రు వెంకటేశ్వరరావు అలియాస్ జ్ఞాన ప్రకాష్(48) మధిర సెవెంత్ డే చర్చి పాస్టర్ గా పనిచేస్తున్నారని ఎరుపాలెం నుండి మధిర వెళుతున్న సమయంలో మధిర వైపు నుండి వస్తున్న కారు నెంబర్ ఏపీ 37 డి ఈ 36 36 ఢీకొనడంతో బులెట్ కాలిపోగా వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు. పెద్ద గోపవరం గ్రామానికి చెందిన శీలం శివకృష్ణారెడ్డి కారు నడుపుతున్నారని ఇతను నేషనల్ హైవే గ్రీన్ ఫీల్డ్ లో సూపర్వైజర్ గా పని చేస్తున్నట్లు తెలిపారు. చనిపోయిన వ్యక్తి కుటుంబ సభ్యులు రోడ్డుపైన ఆందోళన నిర్వహించగా మధిర సీఐ డి రమేష్ పర్యవేక్షణలో ట్రాఫిక్ ఇబ్బందు లేకుండా చేశారు. చనిపోయిన వ్యక్తి సోదరుడు దావీదు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళకు గాయాలు



చింతకాని ప్రభాతవార్త జూలై 13 : మండల పరిధిలోని జగన్నాధపురం గ్రామ సమీపంలో తుమ్మలమ్మ వాగు వద్ద ఎదురుగా వచ్చే వాహనాన్ని తప్పించబోయి స్కూటీ మీద నుంచి కింద పడి గాయాల పాలైన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది పోలీసులు తెలిపిన వివరాలు మేరకు బోనకల్ నుంచి ఖమ్మం వెళుతున్న ఖమ్మం పట్టణంకు చెందిన సుగుణ అనే మహిళ తుమ్మలమ్మ వాగు సమీపంలో రాగానే ఎదురుగా వస్తున్న లారీని తప్పించబోయి రోడ్డు పక్కనే స్కూటీ పైనుంచి కింద పడటం జరిగిందనీ దీంతో ఆమెకు అక్కడక్కడ గాయాలయ్యాయి సమాచారం తెలుసుకున్న ఎస్ఐ నాగులమీరా ,ఏఎస్ఐ లక్ష్మణు లు హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకొని ఆ క్షతగాత్రులను అంబులెన్స్ ద్వారా ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ఖమ్మం నుంచి బోనకల్ వెళ్లే ప్రధాన రహదారిపై ఎప్పుడు ఏ ప్రమాదం జరిగిన వెంటనే ఎస్సై తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని అనేకమంది ప్రాణాలు కాపాడటంతో మండల వాసులు పలువురు అభినందిస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో దంపతులకు గాయాలు

**- మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలింపు**

కారేపల్లి జూలై 13 ప్రభాతవార్త :



కారేపల్లి ఇల్లందు రహదారి మార్గంలో భాగ్యనగర్ తండా గ్రామ సమీపంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో నెక్కొండ కు చెందిన దంపతులు విష్ణువర్ధన్ సహన లకు తీవ్ర గాయాలు కాగా ఖమ్మం తరలించారు. స్థానికుల కథనం ప్రకారం నెక్కొండ గ్రామానికి చెందిన దంపతులు ఇరువురు ఇల్లందు నుంచి ఉసిరికాయలపల్లి సమీపంలో గల కోట మైసమ్మ దేవాలయం లో దర్శనం చేసుకుని తిరుగు వెళ్తున్న క్రమంలో భాగ్యనగర్ తండా వద్ద ట్రాక్టర్ ఢీకొన్నగా తీవ్ర గాయాలయ్యాయి. అంబులెన్స్ ద్వారా మెరుగైన వైద్యం కోసం ఖమ్మం పంపారు. అయితే విష్ణువర్ధన్ పరిస్థితి విషమంగా ఉండడంతో వైద్యం కోసం హైదరాబాద్ తరలించారు. ఇరువురికి మూడు నెలల క్రితమే వివాహమైనట్లు సమాచారం. దీనికి సంబంధించి కారేపల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి

ౖ తిరుమలగిరి జూలై 13 ప్రభాతవార్త.

మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని తిరుమలగిరి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ పై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను మేమే చేసినం అని గొప్పలు చెప్పుకుంటున్నారు తస్మాత్ జాగ్రత్త మీరు చేసిన అక్రమాలు తుంగతుర్తి ప్రజలకు తెలుసు . పెండింగ్ లో ఉన్న సర్పంచ్ ల బిల్లు లను వెంటనే విడుదల చేయాలని కాళేశ్వరం ప్రాజెక్టు నుండి గోదావరి జలాలను తక్షణమే వానాకాలం పంటకు అందించి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మీరు ఇచ్చిన 420 హామీలను అమలు చేసి తుంగతుర్తి లో అడుగుపెట్టాలని డిమాండ్



చేస్తున్నాం ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు ధూపాటి రవి బిఆర్ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు మోడపు సురేందర్ మాజీ సర్పంచ్ లు ఆకుల వీరయ్య ,దేవా, రవి నాయకులు మూల వెంకటరెడ్డి ఎస్సీ సెల్ అధ్యక్షులు కందుకూరి బాబు మైనార్టీ అధ్యక్షులు షకీల్ యూత్ అధ్యక్షులు నాని శ్రీనివాస్ తదితరులు శ పాల్గొన్నారు

# పార్టీలకు అతీతంగా సీఎం సభకు రావాలి

తిరుమలగిరి జూలై 13 ప్రభాతవార్త



నేడు జరిగే సీఎం రేషన్ కార్డుల పంపిణీ బహిరంగ సభను భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ లు కలిసి సభా ప్రాంగణాన్ని పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేతల ప్రభుత్వమని, సీఎం సభతో తుంగతుర్తి నియోజకవర్గం దశ మారబోతుందని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. నేడు జరిగే తుంగతుర్తి సీఎం రేవంత్ రెడ్డి సభకు నియోజకవర్గం ప్రజలు పార్టీ లకు అతీతంగా తరలిరావాలని కోరారు. బిఆర్ఎస్ పార్టీ మాదిరిగా మాటలకే పరిమితం కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చేతల ప్రభుత్వం అని అన్నారు. రేషన్ కార్డుల పంపిణీ చరిత్ర అని కొనియాడారు. నేడు జరిగే సభలో తుంగతుర్తి నియోజకవర్గానికి సీఎం వరాలజల్లు కురిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే మందుల సామెల్ మాట్లాడుతూ కనివిని ఎరుగని రీతిలో సీఎం సభ జరుగుతుందని కాంగ్రెస్ కార్యకర్తలు క్రమశిక్షణతో సభను విజయవంతం చేసుకోవాలని సూచించారు. దళిత నియోజకవర్గం లో రేషన్ కార్డుల పంపిణీ చారిత్రాత్మకంగా నిదుస్తుందని అన్నారు. సభకు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, వివిధ మండలాల అధ్యక్షులు, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆసరా పింఛన్లు ప్రభుత్వం తక్షణమే పెంచాలి

తుంగతుర్తి . జూలై 13. ప్రభాతవార్త

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆసరా పింఛన్లు తక్షణమే పెంచాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇంఛార్జ్ గద్దం కాశిం, భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ లు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో వీహెచ్పిఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ వికలాంగుల పెన్షన్ రూ.4016 నుండి రూ.6016 పెంచాలని, అదేవిధంగా ఆసరా పెన్షన్ దారులైన వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, కల్లుగీత కార్మికులకు రూ.2016 నుండి రూ.4016లకు పెంచాలని, తీవ్ర అంగవైకల్యం కలిగిన వికలాంగులకు రూ.15వేల పెన్షన్ పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నేడు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జీవీవీ ఫంక్షన్ హాల్ లో నిర్వహించే చేయూత



పెన్షన్ దారుల జిల్లా సదస్సుకు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ హాజరవుతారని, మండలంలోని చేయూత పింఛన్ దారులందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. ఈకార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు చింత సతీష్, జిల్లా ఉపాధ్యక్షులు జలగం శ్రీరాములు, మండల వీహెచ్పిఎస్ ఇంఛార్జ్ చెడుపాక బోసు, గుండాల కొమరయ్య,పోలేపాక మధు, బొంకూరి వెంకన్న, తడకమళ్ల సైదులు, జలగం సైదులు, కొండగడుపుల రేణుక, బోయిన లింగయ్య, రేణికుంట్ల ఉమా, తోట వెంకట రాములు, కడారి యాదగిరి, లక్ష్మి ౖ నర్సయ్య, ఎల్లమ్మ, రంగమ్మ మైసమ్మ, ఐలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## దిరింపులకు భయపడేది లేదు

నూతనకల్... జూలై 13 ప్రభాతవార్త..

.. అభివృద్ధి గురించి అడిగితే అధికార పార్టీ నాయకులు బెదిరింపులకు గురి చేస్తున్నారని అలాంటి బెదిరింపులకు భయపడేది లేదని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మున్న మల్లయ్య యాదవ్ అన్నారు ఆదివారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ గత పది సంవత్సరాలు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ నడిపించారని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 20 నెలలైనా ప్రభుత్వం ఇచ్చిన ఆర్గారంటీలు 420 హామీలను అమలు చేయలేదని అన్నారు నియోజకవర్గంలో అభివృద్ధి గురించి అడిగితే బిఆర్ఎస్ కార్యకర్తలపై కేసులు పెడుతున్నారని ఇది తుంగతుర్తి



నియోజకవర్గ ప్రజలు గమనిస్తున్నారని వచ్చే ఎన్నికల్లో వారికి తగిన ప్రజలు తగిన గుణపాఠం తప్పదని అన్నారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిల్ గౌడ్ సీనియర్ నాయకులు గార్లల లింగరాజు రేస్ వెంకటేశ్వర్లు మొగుళ్ల వెంకన్న కనకటి మహేష్ బత్తుల విజయ్ ఉప్పుల వీర్ యాదవ్ శ్రీశైలం రవీందర్ రెడ్డి యాదయ్య వెంకన్న పాల్గొన్నారు

## సీఎం బహిరంగ సభను విజయవంతం చేయాలి

నూతనకల్.జూలై 13 ప్రభాత వార్త..

. నేడు తిరుమలగిరి మండల కేంద్రంలో నిర్వహించే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి అన్నారు ఆదివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ అమల వుతున్నాయని ప్రతి కార్యకర్త ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు. సీఎం బహిరంగ సభకు మండలం నుండి ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు..



## దుమ్ముగూడెంలోని సమస్యలపై సమీక్షించిన ఎమ్మెల్యే డా.తెల్లం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలంలోని లక్ష్మీనగరం గ్రామంలో ఆదివారం భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు పర్యటించారు. ఈ సందర్భంగా ఆ గ్రామంలోని సమస్యలను గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. వెంటనే సంబందిత అధికారుల మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ, మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## రెండవ దశ కాలువకు భీమిరెడ్డి నరసింహారెడ్డిపేరు పెట్టాలి

తుంగతుర్తి . జూలై 13. ప్రభాతవార్త.

పోరాట యోధుడు మాజీ పార్లమెంటు సభ్యులు అమరజీవి, ప్రజా నాయకులు కా భీమిరెడ్డి నర్సింహా రెడ్డి పేరును ఎస్సారెస్పీ రెండవ దశ కాలువకు పేరు పెట్టాలని బి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు ఆదివారం మండల కేంద్రంలో ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సమైక్య రాష్ట్రం లో ఇచ్చిన హామీని అమలు చేయాలని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేశారు. నిరంతరం చట్ట సభల్లో పార్లమెంట్. అసెంబ్లీ లో తన జీవితకాలంశ్రీ రాంసాగర్ రెండవ దశ సాధన కోసం పరితపించారని అన్నారు. కాలువ సాధన కోసం ఈ ప్రాంతం లో ఎన్నో ఏండ్లు పోరాటాలు నిర్వహించిన పోరాట వీరుడు కామ్రేడ్ భీమిరెడ్డి నర్సింహా రెడ్డి అని అన్నారు. ముఖ్యమంత్రి తమ సభా వేదిక నుండి ప్రకటించాలని కోరారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

తుంగతుర్తి. జూలై 13. ప్రభాతవార్త.

25 సంవత్సరాల అనంతరం కలుసుకున్నారు తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూరుతీపి గుర్తులు.. మధుర జ్ఞాపకాలు... తమ చిన్ననాటి స్మృతులను తలుచుకుంటూ ఆనందోత్సవాల మధ్య పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా తుంగతుర్తి మండల కేంద్రంలో.ఆదివారం ధనలక్ష్మి ౖ ఫంక్షన్ హాల్ లోశ్రీ విద్యా భారతి ఉన్నత పాఠశాలలో చదివిన 2000!!2001 విద్యా సంవత్సరంలో చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో ఒక్కసారిగా స్నేహితులు కలుసుకోవడంతో కరచాలనంతో ఆనంద ఉత్సవాల మధ్య జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎండి నసీరుద్దీన్ ,తాళ్ల పెల్లి సోమన్న ,పందిరి మల్లయ్య, కోట వెంకట గోపాల్ ,గుండగాని రాములు గౌడ్, గుడిపాటి సైదులు,సుదగాని మల్లేష్, బుర్ర శ్రీనివాస్, గునుగుంటి శ్రీనివాస్, వీర బ్రహ్మాచారి,తుమ్ము బాబు, కోదాటి సత్యవతి, కత్తు రోజు నాగమణి ,పూర్వ విద్యార్థులు గాజుల రాజు, పూల్ సింగ్,గుండగాని సుధాకర్, వగల గాని మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్ట బందోబస్తు

తిరుమలగిరి జూలై 13 ప్రభాతవార్త.

తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలో సోమవారం రోజు జరగనున్న ముఖ్యమంత్రి పర్యటన, బహిరంగ సభకు సంబంధించి అన్ని భద్రత ఏర్పాట్లు చేయడం జరిగింది అని జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ అన్నారు. ఇతర శాఖల సిబ్బందితో సమన్వయంగా పని చేస్తున్నాము, 1200 మంది పోలీసు సిబ్బంది బందోబస్తు విధులు నిర్వర్తిస్తారు అన్నారు. సూర్యాపేట జిల్లా పోలీస్ సిబ్బంది, నల్గొండ, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్నగర్, నారాయణపేట, వనపర్తి, జోగులాంబ గద్వాల్ జిల్లాల సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. ఈ మేరకు స్థానిక ఆర్వీఎస్ ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటుచేసిన పోలీసు సిబ్బంది విధులు బ్రీఫింగ్ కార్యక్రమం కు ఎస్పీ నరసింహ ఐపిఎస్ హాజరై విధుల నిర్వహణ గురించి సలహాలు సూచనలు అందించారు. సామాన్యులకు, బహిరంగ సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విధులు నిర్వర్తించాలని, పార్కింగ్ ప్రదేశాలను వాహనదారులకు చూపిస్తూ ట్రాఫిక్ పునరుద్ధరించాలని ఆదేశించారు. వాహనదారులు వారు వచ్చే మార్గంలో కేటాయించబడిన పార్కింగ్ ప్రదేశాలలోనే వాహనాలు నిలుపుకోవాలని పోలీసు వారి సూచనలు పాటిస్తూ ముందుకు వెళ్లాలని కోరారు. అనంతరం పోలీసు బందోబస్తు ఏర్పాట్లు, సెక్యూరిటీ మేనేజ్మెంట్, బహిరంగ సభ ప్రాంగణంలో సెక్యూరిటీ, హెలిప్యాడ్ వద్ద పరిశీలించారు

# జర్నలిస్టుల ఇండ్ల స్థలాల హామీ ఎప్పుడు నెరవేరుస్తారు...

**- జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్**

కొత్తగూడెం టౌన్, జూలై 13 – ప్రభాతవార్త:

జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయిస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీకి కట్టుబడి వెంటనే నెరవేర్చాలని జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం పార్టీ కార్యాలయంలో జరిగిన అసెంబ్లీ సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర కూడా కీలకంగా కొనసాగిందని గుర్తు చేశారు, కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు రాష్ట్రంలో అధికారంలోకి వస్తే జర్నలిస్టులకు ఇంటి స్థలాలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి సంవత్సరంన్నర గడిచినా ఇంతవరకూ ఆఊసే ఎత్తడం లేదని,ఇది సరైన పద్ధతి కాదని మండిపడ్డారు.ప్రభుత్వానికీ ప్రజలకూ మధ్య వారిధిగా పని చేస్తూ వృత్తి పరంగా అనేక ఒడి దుడుకులు ఎదుర్కొంటున్న విలేఖరులు జీత,భత్యాలు లేక కుటుంబాలకు విద్య,వైద్యం అందించలేక ఆర్థికంగా చితికి పోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల లోపు జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వకపోతే వాళ్ళ సత్తా చూపి ప్రభుత్వానికి బుద్ధి చెబుతున్నారన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి ఇండ్ల స్థలాలు,ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయాలని,లేనిపక్షంలో తమ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి పిలుపునిస్తామని హెచ్చరించారు.కొత్తగూడెం పట్టణంలో గతంలో జర్నలిస్టులకు కేటాయించిన ఇంటి స్థలాలను వారికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చెనిగరపు నిరంజన్ కుమార్, అల్లకొండ శరత్, వినయ్, మురళి, కిట్టు తదితరులు పాల్గొన్నారు.






చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# డాక్టర్ చీదళ్ల ప్రవీణ్‌ను అభినందించిన జీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్టు


కొత్తగూడెం టౌన్, జూలై 13 – ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని శ్రీ షణ్ముఖ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో ముత్యాలంపాడు గ్రామానికి చెందిన ఇస్రం వజ్రమ్మ, వయస్సు 94 సం.రాలు,బాత్ రూమ్ లో కాలుజారి,తుంటి ఎముక విరిగి,ఇబ్బంది పడుతుండగా, డా.జి.యస్. ఆర్.చారిటబుల్ ట్రస్ట్ వారిని సంప్రదించగా ట్రస్ట్ వాళ్ళు శ్రీ షణ్ముఖ హాస్పిటల్ డాక్టర్ ప్రవీణ్ చీదళ్ళ ను సంప్రదించగా, పేషంట్ శ్రీమతి వజ్రమ్మ ను హాస్పిటల్ చేర్చుకొని, పేషంట్ వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, ఆరోగ్య శ్రీ పథకంలో పూర్తి ఉచితంగా వైద్యం చేసి, వృద్ధురాలికి తుంటి ఎముక ఆపరేషన్‌ను విజయవంతంగా పూర్తి ఉచితంగా చేసిన డా. ప్రవీణ్ ఆర్థో ను కలిసి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపిన డా. జి.యస్.ఆర్.కో ఆర్డినేటర్ మోదుగు జోగారావు, పేద ప్రజలకు, గిరిజన ప్రాంతం అయిన కొత్తగూడెం జిల్లా ప్రజలకు ఇంకా మెరుగైన సేవలు అందించాలని డాక్టర్‌తో పాటు సిబ్బందిని కోరినారు.

# ప్రశాంతంగా అండర్‌మేనేజర్ పోస్టుల భర్తీ రాత పరీక్ష

కొత్తగూడెం, జూలై 13 – ప్రభాతవార్త:



సింగరేణి కాలరీస్ కంపెనీలో ఖాళీగా ఉన్న అండర్ మేనేజర్ (ఈ2 (గ్రేడ్) పోస్టులను అంతర్గత అభ్యర్థులతో భర్తీ చేయుటకు ఆదివారము సింగరేణి మహిళా డిగ్రీ. పీజి కళాశాలలో వ్రాత పరీక్ష నిర్వహించటం జరిగింది. అండర్ మేనేజర్ (ఈ2(గ్రేడ్) 33 ఖాళీలకు గాను 234 మంది అభ్యర్థులకు హాల్ టికెట్లు జారీ చేయగా, 217 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ వ్రాత పరీక్ష సెక్యూరిటీ, విజిలెన్స్ సిబ్బంది పర్యవేక్షణలో, సిసి కెమెరాల నిఘా మధ్య నిర్వహించటం జరిగింది. సింగరేణి మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో జరిగిన ఈ పరీక్షను జీఎం (ఈ అండ్ ఎం) విజిలెన్స్ కే.ప్రసాద రావు, జీఎం(పర్సనల్) ఆర్‌సి బెనెడిక్ట్ నికోలస్‌లు పర్యవేక్షించి, పరీక్ష పూర్తిగా మెరిట్‌పై ఆధారపడి ఉంటుందని, దళారులకు ఎలాంటి ప్రమేయం ఉండదని, వారిని నమ్మి ఎవరూ మోసపోవద్దని సూచించారు. ఈ పరీక్ష ఫలితాలు ఆదివారం రాత్రి నుంచే సింగరేణి వెబ్ సైట్, సింగరేణి ప్రధాన కార్యాలయ ముఖద్వారం వద్ద నోటీస్ బోర్డు ద్వారా తెలియజేయటం జరుగుతుంది అని తెలియజేశారు. ఈ పరీక్ష నిర్వహణ పరిశీలనలో జీఎం (ఈ అండ్ ఎం) విజిలెన్స్ కే.ప్రసాదరావు, జీఎం(పర్సనల్) ఆర్‌సి బెనెడిక్ట్ నికోలస్, డిజిఎం(పర్సనల్) పి.వేణుగోపాలరావు, పర్సనల్ మేనేజర్ కే. ప్రకాశ రావు, డివై.పిఎం డి.నాగేశ్వర రావు, విజిలెన్స్ ఆఫీసర్లు డి.వీరయ్య, ఎండి.గౌసుద్దిన్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ ఎండి..జాకీర్ హుస్సెన్, సింగరేణి మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చింతా శారద, ఇతర అధికారులు, సెక్యూరిటీ సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఏఐఎస్ఎఫ్ నాయకులపై బీజేపీ, సంఘ్ పరివార్ దాడులను ఖండించాలి

**- దాడికి యత్నించిన బీజేవైఎం దుండగులను అరెస్ట్ చేయాలి**

కొత్తగూడెం టౌన్, జూలై 13 – ప్రభాతవార్త:

హైద్రాబాద్ నాగోల్, బండ్లగూడ లోని నవ చేతన విజ్ఞాన కేంద్రంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ శిక్షణా తరగతుల సందర్భంగా పాలస్తీనా పై ఇజ్రాయెల్, అమెరికా చేస్తున్న మారణకాండను ఆపాలని డిమాండ్ చేస్తూ నవ చేతన విజ్ఞాన కేంద్రం రోడ్డు ముందు నిరసన కార్యక్రమం చేపడితే, దుష్ట బీజేపీ దాని అనుబంధ సంఘం అయిన బీజేవైఎం దుండగులు అక్రమంగా, దుర్మార్గంగా ఏఐఎస్ఎఫ్ నాయకులను నిరసన చేయకుండా అడ్డుకోవడం అప్రజాస్వామికమని, ప్రజాస్వామ్యయుతంగా నిరసన తెలిపే హక్కును అడ్డుకున్న సంఘ్ పరివార్ దుండగులను అరెస్ట్ చేయాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య(ఏఐఎస్ఎఫ్) జిల్లా కార్యదర్శి వర్క అజిత్ డిమాండ్ చేశారు. బీజేవైఎం దుండగులు దాడిని నిరసిస్తూ ఆదివారం జిల్లా కేంద్రం కొత్తగూడెంలో ఏఐఎస్ఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమితి ఆధ్వర్యంలో ప్లకార్డులు తో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అజిత్ మాట్లాడుతూ బీజేపీ దాని అనుబంధ సంఘాలు నీచ పన్నాగాలకు తెరలేపారని



ధ్వజమెత్తారు. ప్రపంచ శాంతిని కోరుకునే కమ్యూనిస్టు పార్టీ సంఘాలపై విషాన్ని వెదజల్లి ఇబ్బందులకు గురిచేయాలని, ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని అమలుచేయాలనే నీచ సంస్కృతికి ఆజ్యం పోస్తున్నదని ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్యయుతంగా నిరసన చేసే హక్కును అడ్డుకోవడం బీజేపీ అజెండానా అని వారు ప్రశ్నించారు. దాడులకు పాల్పడితే తాము చూస్తూ ఊరుకునేది లేదని, తాము కూడా ప్రతి దాడులకు పాల్పడే ధైర్యం ఉందని, కానీ రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులు గుర్తొస్తున్నాయని, అందుకే సంయమనం పాటిస్తున్నామని వారు అన్నారు. దాడికి యత్నించిన బీజేవైఎం నేతలను గుర్తించి పోలీసులు తక్షణమే అరెస్ట్ చేయాలని లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపడుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వినయ్ జిల్లా ఉపాధ్యక్షులు సంజయ్ నాయకులు నవీన్ ప్రవీణ్ సంతోష్ అవినాష్ వెంకటేష్ మహేష్ మధు తదితరులు పాల్గొన్నారు.

# బాబుక్యాంప్ పోచమ్మ తల్లి అమ్మవారికి వెండి కిరీటం బహుకరణ

రుద్రంపూర్, జూలై 13 – ప్రభాతవార్త:



భక్తులు తమ భక్తిని, నమ్మకాన్ని, కృతజ్ఞతను వ్యక్తం చేయడానికి అమ్మవారికి కిరీటాన్ని బహుమతిగా సమర్పిస్తారు. ఈ కిరీటం సాధారణంగా వెండితో చేయబడి, విలువైన రాళ్లతో అలంకరించబడి ఉంటుంది అలాంటి కిరీటాన్ని సమర్పించిన బాబుక్యాంప్ కు చెందిన భక్తుడు రాజులపూడి సాంబమూర్తి సింగరేణి లో ఏరియా స్టోర్స్ నందు ఫిట్టర్ గా విధులు నిర్వహిస్తున్న ఆయన ఎంతో భక్తిశ్రద్ధలతో అమ్మవారిని పూజిస్తూ ఉంటారు. ఆయన మొదటిగా పాల్వంచ పెద్దమ్మ తల్లి గుడిలో అమ్మవారికి కూడా కిరీటం సమర్పించుకున్నారు, కాగా ఇది రెండో కిరీటం బాబుక్యాంప్ పోచమ్మ తల్లి కి సమర్పించుకున్నారు, ఈ వెండి కిరీటం సుమారు 500గ్రాముల కిరీటాన్ని బహూకరించారు. దీని విలువ 60వేల రూపాయలు ఉంటుంది అని గుడి కమిటీ వారు తెలిపారు ఇలా ఆయన తమ భక్తిని వివిధ రూపాల్లో వ్యక్తపరుస్తూ అమ్మవారికి కిరీటాలను సమర్పిస్తుంటారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు రాజులపూడి సుభాషిణి, శ్రీషిత, నాగసాయి ప్రాధ్యుత, బేబీ సరోజ, నాగేంద్ర, శ్యామల, శ్రీనిజి, సాయి, సూర్యప్రకాష్, కూసాన నరేందర్, వేముల నరేష్, చీకట్ల చంద్రయ్యా, సదమోహన్, కమల్, గుండు మల్లికార్జున్, తాతిదారులు పాల్గొన్నారు.

# అనాథ శరణాలయానికి నిత్యావసరాలు అందజేత

కొత్తగూడెం టౌన్, జూలై 13 – ప్రభాతవార్త:

తెలంగాణా సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ విద్యానగర్ ఆధ్వర్యంలో తెలంగాణ సీనియర్ సిటిజన్స్ కాన్ఫెడరేషన్ (టెస్కా) హైదరాబాద్ రాష్ట్ర కమిటీ భద్రాచలంలో ఉన్న (మానవసేవా వాలంటరీ ఆర్గనైజేషన్) సరోజినీ అనాథ వృద్ధుల ఆశ్రమంలో 50 వేల రూపాయలు విలువైన నిత్యావసర సరుకులు, ఆశ్రమ నిర్వాహకురాలు సరోజినీకి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టెస్కా జనరల్ సెక్రటరీ విశ్వనాథం, ఆర్గనైజింగ్ సెక్రటరీ సత్యనారాయణ, బాలానగర్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు టీఎన్ రావు, తెలంగాణ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ విద్యానగర్, కొత్తగూడెం అధ్యక్షులు కొల్లు నాగేశ్వరరావు, సెక్రటరీ సురేష్ కుమార్ పాల్గొనటం జరిగింది. ఈ




సందర్భంగా దాతలు హైదరాబాద్ మాట్లాడుతూ... టెస్కాన్ ద్వారా ప్రతి నెలా ఆశ్రమంలో వృద్ధులకు అవసరమైన దైవర్యను పంపడం జరుగుతుంది అని అలాగే ప్రతి సంవత్సరం యాభై వేల రూపాయలు విలువైన నిత్యావసర సరుకులు ఇవ్వడం జరుగుతుంది అని అన్నారు. కొల్లు నాగేశ్వరరావు, సురేష్ కుమార్, ఆర్గనైజర్ సరోజినిలు రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరుకావాలి

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

కొత్తగూడెం, జూలై 13 – ప్రభాతవార్త:

జూలై 14 వ తేదీ సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి . పాటిల్ తెలిపారు. ప్రజలు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని చెప్పారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

# సిపిఐ పాల్వంచ పట్టణ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**- పట్టణ కార్యదర్శిగా అడుసుమిల్లి సాయిబాబా, సహాయ కార్యదర్శిగా ఉప్పుశెట్టి రాహుల్**



పాల్వంచ టౌన్, జూలై 13 - ప్రభాతవార్త:

సిపిఐ పాల్వంచ పట్టణ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం పట్టణ పరిధిలోని లారీ అసోసియేషన్ హాల్ నందు జరిగిన సిపిఐ పాల్వంచ పట్టణ 19వ మహాసభ జరిగింది. వివిధ సమస్యలుపై చర్చించి డిమాండ్ల సాధనకు తీర్మానాలు చేశారు. అనంతరం నూతనంగా 81మందితో పట్టణ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణ కార్యదర్శిగా అడుసుమిల్లి సాయిబాబా, సహాయ కార్యదర్శిగా ఉప్పుశెట్టి రాహుల్ లు తిరిగి ఎన్నిక అయ్యారు. వారితో పాటు 21 మందితో కార్యవర్గం, 91 మందితో కౌన్సిల్ సభ్యులును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# సీతారామ ద్వారా సాగునీరు విడుదల చేసిన ఎమ్మెల్యే



ములకలపల్లి, జూలై 13 ప్రభాతవార్త :

మండల పరిధిలోని పూసుగూడెం సీతారామ ప్రాజెక్టు లిఫ్ట్ ఇరిగేషన్ పంపుల ద్వారా దిగువ ప్రాంతాలైన ఉమ్మడి జిల్లాలోని రైతుల పంటపొలాలు సస్యశ్యామలంగా ఉండాలని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆదివారం సాగునీటిని విడుదల చేశారు. తొలుత ఆయన గోదావరి జలాలకు పూజలు చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఎకరం సస్యశ్యామలం కావాలని, రైతు కుటుంబం పాడిపంటలతో తులతూగాలని సాగునీటి అవసరాల నిమిత్తం గోదావరి జలాలను సీతారామ నుంచి విడుదల చేయడం జరిగిందన్నారు.మండలంలో సుమారు 12వేల ఎకరాలకు నీళ్ల అందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ ఈఈ సురేష్,డీఈ మోతిలాలు,రాంబాబు,ఏఈ ఘపుర్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్ రావు,నాయకులు బత్తుల అంజి, శనగపాటి రవి, గాడి తిరుపతి రెడ్డి మాజీ సర్పంచ్ కారం సుదీర్, గుంపుల రవితేజ మంగపతి, అనుమల సత్యనారాయణ, బాల అప్పారావు,కుంజా రవి,పతిలాల్,కొండ్రు భాస్కర్,వెలకం వెంకటేష్,అజీజ్,కౌలూరి ప్రసాద్,సుమిత్,సురభి రాజేష్,తదితరులు పాల్గొన్నారు.

# మారుమూల గ్రామాల్లోని ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించాలి

**- సీజనల్ వ్యాధుల పట్ల వైద్యులు,సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి**

**- ప్రజారోగ్యం, కుటుంబ సంక్షేమ డైరెక్టర్ రవీంద్రనాథ్**



కొత్తగూడెం టౌన్, జూలై 13 - ప్రభాతవార్త:



జిల్లాలోని మారుమూల గ్రామాల్లో ఉన్న ప్రజలకు ఆరోగ్యంపై పూర్తి అవగాహన కల్పించి వారు రోగాల బారిన పడకుండా చూడాలని తెలంగాణ ప్రభుత్వ ప్రజారోగ్యం, కుటుంబ సంక్షేమ డైరెక్టర్ డాక్టర్ బి. రవీంద్రనాథ్ అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం ఉంజపల్లిలో ఉన్న మారుమూల ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాన్ని సందర్శించారు.ఈ పర్యటన సందర్భంగా డాక్టర్ రవీంద్రనాథ్ అనేక కీలకమైన ఆరోగ్య కార్యక్రమాలను పరిశీలించారు. వాటిలోసికిల్ సెల్ అనీమియా కార్యక్రమం, టిబి ముక్త్ భారత్ అభియాన్,నాన్‌కమ్యూనికబుల్ డిసీజ్ (ఎన్‌సిడి) స్క్రీనింగ్‌జ్వర సర్వేలుముఖ్యంగా గిరిజన జనాభాలో దోమల ద్వారా సంక్రమించే, కాలానుగుణ వ్యాధుల నివారణకు లార్వా నిరోధక చర్యలుఈ చొరవలో భాగంగా, డాక్టర్ రవీంద్రనాథ్ ఒక చెట్టును కూడా నాటారు. ఇది సమాజ ఆరోగ్యం, పర్యావరణ బాధ్యత పట్ల నిబద్ధతను సూచిస్తుంది.అవసరమైన ఆరోగ్య సేవలను సమర్థవంతంగా చేరుకోవడానికి ముందస్తు అవగాహన, కాలానుగుణ వ్యాధుల ప్రణాళిక యొక్క ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు. అదనంగా ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ప్యాకేజీ సేవలను నిరుపేద ప్రజలకు పూర్తిగా అందుబాటులోకి తీసుకురావడానికి ప్రభుత్వ ఆసుపత్రులలో జనరల్ అవుట్ పేషెంట్ సేవలను ("జనరల్ ప్రసాద్" అని పిలుస్తారు) బలోపేతం చేయవలసిన అవసరాన్ని ఆయన చెప్పారు.ఈ లక్ష్యాలను సాధించడానికి వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది అంకితభావం మరియు శ్రద్ధతో పనిచేయాలని డాక్టర్ రవీంద్రనాథ్ కోరారు.ఆయనతో పాటు డీఎంహెచ్‌వో డాక్టర్ ఎస్. జయలక్ష్మీ, డాక్టర్ మధువరన్, డాక్టర్ స్పందన,డాక్టర్ బి. పుల్లా రెడ్డి,డాక్టర్ యు. తేజశ్రీ, డాక్టర్ శ్రీధర్, మెడికల్ ఆఫీసర్ పిహెచ్‌సి చర్ల, ఉంజపల్లిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పిహెచ్‌సి) సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాలోత్ బాల కుటుంబానికి రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకుల పరామర్శ



కామేపల్లి, జూలై 13 ప్రభాతవార్త :

కామేపల్లి మండలం గరిడేపల్లి గ్రామంలో మాలోత్ బాల కుటుంబాన్ని తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి ఆదివారం పరామ ర్శించారు.ఇటీవల మరణించి న మాలోత్ సుక్య దశదిన కార్యక్రమంలో పాల్గొని చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామ ర్శించి మనో ధైర్యం కల్పించా రు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గింజల నరసింహారెడ్డి,మండల కాంగ్రెస్ నాయకులు రామ్ రెడ్డి జగన్నాథ్ రెడ్డి,మండల వర్కిం గ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి స త్యనారాయణ,మాజీ ఎంపీటీ సీ నల్లమోతు లక్ష్మయ్య,మం డల నాయకులు బట్టు నాను, బోడ రాజేష్,గుగులోత్ గోపి పాల్గొని చిత్రపటానికి పూలమా లలు వేసి నివాళులు అర్పించి ఆ కుటుంబానికి మనోధైర్యం కల్పించారు.

# సర్జికల్ బ్లేడ్‌తో దాడి చేసి నలుగురిని గాయపరిచిన రెంటాల గోపిపై కేసు నమోదు

**- కామేపల్లి ఎస్సై బి.సాయి కుమార్**

కామేపల్లి, జూలై 13 ప్రభాతవార్త :

కామేపల్లి మండలం కొత్త లింగాల గ్రామానికి చెందిన రెంటాల గోపి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బి.సాయికు మార్ ఆదివారం తెలిపారు. స్థానిక ఎస్సై కాలనీకి చెందిన క్రాంతి కి ఆటో కిరాయి ఇచ్చిన విషయంలో ఇవ్వకుండా తప్పించుకుంటున్నాడని అతనితో ఎలాగైనా ఘర్షణ పడి హత్య చేయాలనే ఉద్దేశంతో ఆపరేషన్ కు ఉపయోగించే సర్జికల్ బ్లేడ్ తో క్రాంతి ని పొడుస్తానని మీదికి వెళ్తుండగా అడ్డువచ్చిన కొత్త లింగాలకు చెందిన శ్యాంసుంద ర్,రాహుల్, సాయి, కొరివి నాగేశ్వరరావు లపై సర్జికల్ బ్లేడుతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచి హత్యాయత్నాని కి పాల్పడిన గోపి పై కొరివి నాగరత్నం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపా రు.నిందితుడు గోపి పరారీలో ఉన్నట్లు తెలిపారు.




# 1104 కార్మిక సంఘం రాష్ట్ర కార్యవర్గంలో రాజేందర్‌కు స్థానం

పాల్వంచ టౌన్, జూలై 13 - ప్రభాతవార్త:



తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ టీఈఈ 1104 యూనియన్ రాష్ట్ర కార్యవర్గంలో పాల్వంచకు చెందిన నాయకుడికి స్థానం దక్కింది. ఆదివారం హైదరాబాద్‌లోని కొత్తపేట రాజధాని గార్డెన్‌లో జరిగిన రాష్ట్ర కార్యవర్గ ఎన్నికను ఘనంగా నిర్వహించారు. ఎన్‌పీడీసీఎల్, ఎస్‌పీడీసీఎల్, ట్రాన్స్‌కో, జెన్కో నాలుగు కంపెనీల అధ్యక్ష, కార్యదర్శులు డెలిగేట్స్‌తో హాజరు కావడం జరిగింది. రాష్ట్ర అధ్యక్షుడు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు, రాష్ట్ర అదనపు కార్యదర్శి పోస్టులకు ఎన్నికలు జరిగాయి. ఇందులో రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షుడిగా పాల్వంచ కేటీపీఎస్‌కు చెందిన కంటే రాజేందర్ ఎన్నికయ్యారు. రాష్ట్ర కార్యవర్గంలో రాజేందర్‌కు స్థానం దక్కడం పట్ల కేటీపీఎస్‌కు చెందిన 5,6,7 దశల జెన్కో అధ్యక్షుడు కేశబోయిన కోటేశ్వరరావు, కుశలవరెడ్డి, సత్యం, రవీందర్‌రెడ్డి, బిచ్చు, గోపీ, రాము, గోపాల్ హర్షం వ్యక్తం చేశారు.

# పెద్దమ్మతల్లిని దర్శించుకున్న భక్తులు

పాల్వంచ టౌన్, జూలై 13 - ప్రభాతవార్త:



జిల్లాలోని ప్రసిద్ధి చెందిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ కనకదుర్గ దేవస్థానం పెద్దమ్మతల్లి గుడిలో ఆదివారం సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. ఆషాడమాసం సందర్భంగా వేలాదిగా భక్తులు తరలి వచ్చి అమ్మవారికి బోనాలు సమర్పించుకున్నారు. దీంతో ఆలయ ప్రాంగణం అంతా భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుంచే పరిసర గ్రామాల నుంచే కాక జిల్లా నులమూలల నుంచి, ఇతర జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేశారు. తమను చల్లంగా చూడాలని వేడుకుంటూ బోనాలు సమర్పించారు. అన్నప్రాసనలు, వాహన పూజలు, తలనీలాలు, అమ్మవారికి ఒడిబియ్యం, చీరలు, కనుములు, తదితర మొక్కులను చెల్లించుకొని అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. భక్తులకు అవసరమైన ప్రత్యేక దర్శనమునకు క్యూలైన్లు ఉచిత పులిహోర ప్రసాద వితరణ, మంచినీటి వసతి తదితర ఏర్పాట్లను దేవస్థాన ఈవో రజినికుమారి, పాలకమండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు చీకటి కార్తీక్, పెండ్లి రామిరెడ్డి, ధర్మరాజుల నాగేశ్వరరావు, చెవుగాని పాపారావులు పర్యవేక్షించారు.



# నాగార్జున్ సాగర్ ఎడమ కాలువ యూటి నిర్మాణం అలస్యంకు ముగ్గురు మంత్రులు భాధ్యత వహించాలి

- సీతారామ పాలేరు అనుసంధానం పనులు తిరిగి ప్రారంభించకపోతే రైతు ఉద్యమం..
- బోనకల్ మండల కేంద్రంలో పామాయిల్ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి..
- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు

**బోనకల్, ప్రభాతవార్త :**

నాగార్జునసాగర్ ఎడమ కాలువ యూటీ నిర్మాణం ఆలస్యం కు జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రుల బాధ్యత వహించాలని, సీతారామ పాలేరు అనుసంధానం పనులు తిరిగి ప్రారంభించక పోతే తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ప్రత్యక్ష ఆందోళనకు దిగుతామని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు హెచ్చరించారు. మండల పరిధిలోని జానకిపురం గ్రామంలో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత సెప్టెంబర్ 1వ తేదీ పాలేరు రిజర్వాయర్ దిగువ భాగంలో నాగార్జున సాగర్ ఎడమ కాలువ యూటి భారీ వరదల కు కూలిపోయిందని, తాత్కాలిక మరమత్తులతో సాగర్ ఆయకట్టుకు నీరు అందించారన్నారు. ఏప్రిల్ 15న నాగార్జునసాగర్ నుంచి సాగు నీరు సరఫరా నిలుపుదల చేసిన ప్రభుత్వం మే 15వ తేదీ వరకు కూలిన యూటీ నిర్మాణం కోసం టెండర్లు పిలవలేదన్నారు.దీని మూలంగా వ్యవసాయ సీజన్ లో సాగర్ నీటి సరఫరా ఆలస్యం అయ్యే అవకాశం ఉందని, ఇందుకు జిల్లాకు చెందిన డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భాధ్యత వహించాలని ఆయన హెచ్చరించారు. జూన్ నెలలో యూటి నిర్మాణం పనులు ప్రారంభం చేయడం వల్ల వ్యవసాయ సీజన్ ప్రారంభం అయి కృష్ణా పరివాహక ప్రాంతాల్లో సమృద్ధిగా వర్షాలు, వరద వస్తున్న నేపథ్యంలో



ప్రాజెక్టులలో ఆశించిన మేరకు నీటి నిలవ ఉన్నప్పటికీ ఖమ్మం జిల్లాలో సాగర్ ఆయకట్టు పరిధిలో సాగు నీరు సకాలంలో ఇచ్చే అవకాశం లేకుండా పోయిందన్నారు. వర్షాలు, వరదలు వచ్చినా ఆటంకం లేకుండా యూటి నిర్మాణం యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సీతారామ ప్రాజెక్ట్ పంప్ హౌస్ లు ప్రారంభించి ఖమ్మం జిల్లాలో రెండు మండలాల్లో సాగుభూములుకి సాగునీరు అందించే ప్రయత్నం చేస్తున్న మంత్రులకి కృతజ్ఞతలు తెలిపారు. కానీ అదే సమయంలో పాలేరుకి సీతారామ ప్రాజెక్టు అనుసంధానం పనులు తిరిగి వెంటనే ప్రారంభించక పోతే పాలేరు, ఖమ్మం ,మధిర నియోజకవర్గ రైతులను కదిలించి ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు. జిల్లా మంత్రులు మాటలో మానుకొని సీతారామ ప్రాజెక్టును పూర్తి చేసేందుకు కృషి చేయాలని సూచించారు. బోనకల్ మండలంలో రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేశారని కానీ కొనుగోలు కేంద్రాన్ని వైరా కేంద్రంలో ఏర్పాటు చేయటం వలన బోనకల్ మండల రైతులు ఆర్థికంగా నష్టపోతున్నట్లు రైతులు తెలిపారు అన్నారు. బోనకల్ మండల కేంద్రంలోని పామాయిల్ కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. ప్రభుత్వం రైతుల ఆర్థిక అభివృద్ధి కోసమే చర్యలు చేపట్టాలే కానీ ఆర్థికంగా నష్టపోయే విధంగా చర్యలు తీసుకోవద్దని అధికారులను కోరారు. బోనకల్ మండలానికి చెందిన అనేకమంది రైతులు బోనకల్ మండల కేంద్రంలో పామ్ ఆయిల్ కొనుగోలు కేంద్రం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని తక్షణమే బోనకల్ మండల కేంద్రంలో పామాయిల్ కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. విలేకరుల సమావేశంలో పెద్ద బీరవల్లి సోసైటి ఛైర్మన్ చింతలచెర్వు కోటేశ్వరరావు, రైతు సంఘం జిల్లా నాయకులు కిలారు సురేష్, చల్లగుండ్ల రాంనర్స య్యా, ఆళ్ల హనుమంతరావు, పెద్దప్రోలు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ ధరావత్ రాంజీ కుటుంబాన్ని పరామర్శించిన రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి

**కామేపల్లి, జూలై 13 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం గరిడేపల్లి గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచ్ ధరావత్ రాంజీ నాయక్ కుటుంబాన్ని తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి ఆదివారం పరామర్శించారు.రాంజీ నాయక్ మాతృమూర్తి మృతి చెందటం తో ఆదివారం నిర్వహించిన దశదిన కార్యక్రమంలో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్ర మంలో మండల కాంగ్రెస్ అధ్య క్షుడు గింజల నరసింహారెడ్డి,



మండల కాంగ్రెస్ నాయకులు రామ్ రెడ్డి జగన్నాథ్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయ ణ,మాజీ ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య,మండల నాయకులు బట్టు నాను, బోడ రాజేష్, గుగులోత్ గోపి పాల్గొని ధరావత్ గమ్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ఆ కుటుంబానికి మ నోధైర్యం కల్పించారు.

# మేడారంలో పోటెత్తిన భక్తులు.!

- ఆదిదేవతలకు ముందుగానే మొక్కులు
- అడవిలో చెట్లకిందనే వంటా వార్పు
- ఆదివారం ఆటవిడుపుగా తరలిన భక్తులు
- మినిమేడారాన్ని తలపించిన భక్తులు





**మేడారం ప్రభాతవార్త (జూన్ 13) :**

భక్తులకు కొంగుబంగారమైన మేడారంలో భక్తులు ఆదివారం పోటెత్తారు. పొరుగురాష్టాలనుంచి భక్తులు వాహనాలలో తరలివచ్చారు. జాతర ప్రాంతమంతా భక్తులకు కిక్కిరిసిపోయింది ఉదయం నుంచి మద్యాహ్నందాక భక్తులు సమర్పించె మొక్కుబడులతె గద్దెలు ఊపిరాడకుండా భక్తులు నిండిపోయారు. గద్దెలముందు వివిధ దుకాణాలు భక్తుల కొనుగోళ్లతో ఉన్నాయి. భక్తుల కోర్కెలు తీర్చిన దేవతలకు నిలువెత్తు బంగారం (బెల్లం)తొ భక్తులు బాజాబజంత్రీలతొ గద్దెలకు తరలివెల్లారు. గద్దెలపై కొలువులో ఉన్నపూజారులు సమ్మక్క సారలమ్మ పగిడిద్దరాజు, గోవిందరాజు దేవతల దీవెలను అందించారు. గద్దెల ముందునుంచి, ఐటిడి ఏ కార్యాలయం, చిలకలగుట్ట రోడ్డంతా భక్తులు, వాల్లవాహనాలతొ నిండిపోయింది. జంపన్నవాగులొ భక్తుల పుణ్యస్నానాలతొ పులకరించింది, వాగులొ నీళ్లబాగాప్రవహిస్తుంది. భక్తులు ఆనీళ్లలోమునిగి స్నానాలు ఆచరించారు. నల్లాలకింద స్నానాలు చేయవలసిన భక్తులు అధికారులు నల్లాలను ఏర్పాటుచేయలేదు, వాగులొ నీళ్లప్రహిస్తుండటం మంచిసౌకర్యంగా ఉందని భక్తులు సంతోషం వ్యక్తంచేశారు. ఎండొమెంట్ అదికారులు జగదీష్,బాలకృష్ణ సంపత్ వీరన్న సేవలు అందించారు భక్తులు ఇబ్బందిపడకుండా గద్దెల ప్రాంగణం,గద్దెలముందు సాలహారం కిందపారిశుద్దపనులు చేపట్టారు. భక్తులకు ఇబ్బంది లేకుండా, తొక్కిసలాట కలుగకుండా భక్తులును గద్దెలపై లేకుండా బయటకు పంపించారు. మహజాతర తేదీలను పూజారులు వెల్లడించారు, ఆ విషయం పత్రికలలొ ,టీ వి లలొ చూసినవారంతా మేడారం వస్తున్నారు. మేడారం వైపుచూడని అదికారులు!! ఖిఓ మేడారంవైపు అదికారులు మాత్రం కన్నెత్తిచూడటం లేదనె విమర్స లు వస్తున్నాయి. తాగునీరు, పారిశుద్యం ,విద్యుత్ సౌకర్యం ,,జంపన్నవాగులొ నల్లాలు,,భక్తులరద్దీలేకుండా చర్యలు ఇవి ఖచ్చితంగా ఉండాలని మంత్రిసీతక్క అధికారులకు పదే,పదే ఆదేశిస్తున్నారు. కాని అధికారులు మేడారంలొ చెప్పిన విషయాలను ఆచెవితొ విని ఈ చెవితొ ఊరుదాటగానే వదిలేస్తున్నారు. అధికారులే ఈవిదంగా వ్యవహరించితె ఇంకాభక్తులకు సౌకర్యాల మాటగాలిలొ వదిలేస్తున్నారనే విమర్స లు వస్తున్నాయి. ఒక్క ఎఅడొమెంట్ అధికారులు, సిబ్బంది సేవలు తప్ప మిగతా వాళ్లు మేడారం సందర్సించిన దాఖలాలు లేవంటున్నారు.




# భవిష్యత్తు ఉద్యమ పోరాటాల తీర్మానాల వేదికగా జిల్లా మహాసభలు

- ఈనెల 19,20 తేదీల్లో మధిరలో మహాసభలు
- మహాసభలను జయప్రదం చేయండి
- సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు

**మధిర జూలై 13 ప్రభాతవార్త:**



పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా భవిష్య ఉద్యమ పోరాటాల తీర్మానాలు వేదికగా సిపిఐ పార్టీ 23వ జిల్లా మహాసభలను ఈనెల 19 20తేదీలలో మధిరలో నిర్వహించనున్నట్లు ఆ పార్టీ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు పిలుపునిచ్చారు. ఆదివారం మధిరలో మహాసభల ఏర్పాట్లపై స్థానిక నాయకులతో సమావేశం నిర్వహించి పలు సూచనలను చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, సిపిఐ పార్టీ బడుగు, బలహీన వర్గాల సమస్యలపై నిరంతరం పోరాడుతున్నామన్నారు. ప్రజల సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతుకగా అన్ని వర్గాల పక్షపాతిగా మారిందన్నారు. మధిరలో నిర్వహిస్తున్న జిల్లా మహాసభలకు జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు తరలిరావాలని ఆయన కోరారు.ఈ మహాసభలకు 600 మంది పార్టీ ప్రతినిధులు హాజరై, ప్రజాసమస్యలు,పౌరులకు రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హకులు,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలపై చర్చించనున్నట్టు తెలిపారు. సైద్ధాంతికంగా ప్రజల పక్షాన ప్రజల కోసం ప్రజల సమస్యల పరిష్కారం ఎజెండాగా నిర్వహించే భవిష్యత్ పోరాటాల తీర్మానాలకు మహాసభ వేదిక కానుందన్నారు. మహాసభల విజయవంతం కోసం కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ప్రజలకు కరపత్రాలు పంచి,మహాసభల విజయవంతానికి ఆర్థిక సహాయ సహకారాలు తీసుకోవాలని,ప్రజలను భాగస్వాములను చేయాలని పిలుపునిచ్చారు. సిపిఐ మధిర పట్టణ కార్యదర్శి బెజవాడ రవిబాబు అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్మల జితేందర్ రెడ్డి,సిపిఐ మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు,ఏఐటీయూసీ డివిజన్ కార్యదర్శి చెరుకూరి వెంకటేశ్వరరావు,ఎంఎ రహీం,తలారి రమేష్, అన్నవరపు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# శాకాంబరి మాత అవతారంలో శ్రీ కోట మైసమ్మ తల్లి



**కారేపల్లి జూలై 13 ప్రభాతవార్త :**

ప్రతి సంవత్స రం ఆషాడ మాసం సందర్భంగా కోట మైసమ్మ తల్లి ఆలయంలో అమ్మవారు శాకాంబరి రూపంలో దర్శనమిస్తారు దీని కనుగుణంగా కారేపల్లి మండల పరిధిలోని ఉసిరికాయల పల్లి గ్రామంలో కొలువుదిరిన కోట మైసమ్మ తల్లి ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని ఆదివారం శాఖ మరి మాతగా భక్తులకు దర్శనం ఇచ్చారు. ఎండోమెంట్ సిబ్బంది భక్తులు రకరకాల కూరగాయలతో పాటు ఆకుకూరలతో అమ్మవారిని ఆలయ ట్రస్ట్ బోర్డు సమక్షంలో అలంకరించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ పర్సా పట్టా భి రామారావు, పూజారి కైలాశర్మ, పర్స సాయి కుమార్ మూడు మోహన్ చౌహాన్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ సమన్వయకర్తగా మట్టా రాఘమై

-భద్రాద్రి రామయ్యను దర్శించుకున్న రాఘమై
-ఘనస్వాగతం పలికిన డా.తెల్లం,పొదెం



భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ సమన్వయకర్తగా పీసీసీ ప్రధాన కార్యదర్శి, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాఘమై దయానంద్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆదివారం భద్రాచలంలో పర్యటించారు. ఐటీసీ పీఎస్‌పీడీ వద్దకు చేరుకున్న రాఘమైకు భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు, రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య మర్యాదపూర్వకంగా కలిసి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా మట్టా రాఘమై కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, ఏ -బ్లాక్, బీ-బ్లాక్ అధ్యక్షులు, నామినేటెడ్ పోస్టులు, గ్రామఅధ్యక్షులు, జిల్లా కమిటీలోని కార్యవర్గ సభ్యులుగా నియమించేందుకు సిఫార్సుల కొరకు దరఖాస్తు చేసుకున్న వారి జాబితాను పరిశీలించారు. అదేవిధంగా నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ పరిస్థితులపై సమీక్షించారు. అనంతరం భద్రాచలం దేవస్థానం వద్దకు చేరుకుని శ్రీసీతారామచంద్రస్వామి వారిని దర్శించుకున్నారు. దేవస్థానం వద్దకు చేరుకున్న ఎమ్మెల్యే రాఘమైకు దేవస్థాన అధికారులు మర్యాదపూర్వకంగా మేళతాళాలతో ఘనస్వాగతం పలికారు. ముందుగా బలిపీఠంను దర్శించుకుని అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో దేవస్థాన అధికారులు శాలువాతో సత్కరించి, శ్రీస్వామి మెమెంటో, పట్టువస్త్రాలు, మహాలడ్డూప్రసాదం, కళ్యాణ అక్షింతలను బహూకరించారు. వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.








## రామయ్య సేవలో జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త : భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని ఆదివారం భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. దేవస్థానం ఆవరణం వద్దకు చేరుకున్న ఈయనకు దేవస్థాన అధికారులు మర్యాదపూర్వకంగా మేళతాళాలతో ఘనస్వాగతం పలికారు. ముందుగా బలిపీఠంను దర్శించుకుని అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో దేవస్థానం అధికారులు శాలువాతో సత్కరించి, శ్రీస్వామి మెమెంటో, పట్టువస్త్రాలు, మహాలడ్డూప్రసాదం, కళ్యాణ అక్షింతలను బహూకరించారు. వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు. ఎస్పీ వెంట సీఐ ఎం.నాగరాజు, ఎస్సైలు స్వప్న, రామకృష్ణ ఉన్నారు.



## ట్రాఫిక్ పోలీసు డ్రైవర్ కే.రహీనాయుడు ఔదార్యం

-గర్భిణీ మహిళకు రక్తదానం
-అభినందించిన సీఐ నాగరాజు, ట్రాఫిక్ ఎస్సై తిరుపతి



భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : చింతూరు ప్రభుత్వ వైద్యశాలలో ఉమ్మడివరం గ్రామానికి చెందిన నవలం లక్ష్మి అనే గర్భిణీ మహిళకు ప్రసవ సమయంలో రక్తస్రావం అవ్వడంతో వైద్యులు అత్యవసరంగా రక్తం ఎక్కించాలని సూచించారు. రక్తం కొరకు మదర్‌థెరెస్సా చారిటబుల్ ట్రస్ట్‌ను ఆశ్రయింగా వ్యవస్థాపకుడు కొప్పుల మురళి ట్రాఫిక్ ఎస్సై తిరుపతి ద్వారా పోలీసు డ్రైవర్ రహీంనాయుడు ద్వారా ఏ.పాజిటివ్ రక్తం దానం చేయించారు. ఈ సందర్భంగా రహీంనాయుడుకు ట్రస్ట్ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలపగా భద్రాచలం పట్టణ సీఐ నాగరాజు, ట్రాఫిక్ ఎస్సై తిరుపతి అభినందించారు.

## శ్రీరామనవమికి వినియోగించే గోటి తలంబ్రాల కొరకు వడ్లపూజ

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త : 2026వ సంవత్సరంలో శ్రీరామనవమి సందర్భంగా స్వామివారి కళ్యాణ మహోత్సవంలో వినియోగించే కోటి గోటి తలంబ్రాల తయారీ కొరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా, శ్రీరామదాసు భక్త మండలి ఆధ్వర్యంలో వరి నాట్లు వేసేందుకు ఆదివారం భద్రాద్రి దేవస్థానంలో వడ్ల పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వడ్లను శ్రీ రామదాసు తిరుపతమ్మ,తిరుపతి పుణ్యదంపతులు వారి స్వంత క్షేత్రంలో పలుమార్లు పూజలు నిర్వహించి పండిస్తారు. ఇలా పండించిన వడ్లను భక్తుల సహకారంతో అత్యంత భక్తిశ్రద్ధలతో గోటితో ఒలిపించి సీతారాముల కల్యాణానికి వినియోగిస్తామని ఈ కార్యక్రమాన్ని 9 ఏళ్లుగా నిర్వహిస్తున్నామని రామదాసు తిరుపతి తెలిపారు. కార్యక్రమంలో భాగంగా స్వామివారి సన్నిధిలో పంటకు వినియోగించే విత్తనపు వడ్లకు ఆలయ పూజారులచే పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు సూపరింటెండెంట్ సాయిబాబా, సీసీ శ్రీనివాసరెడ్డి, భక్త రామదాసు పదవతరం వారసుడు కంచర్ల శ్రీనివాసరావు, ఉషారాణి, కొమ్మిడి రజిత రెడ్డి, విజయ, రమ, అంజలి పాల్గొన్నారు.



## సినీనటుడు కోట మృతిపట్ల అల్లం నాగేశ్వరరావు దిగ్భ్రాంతి



భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : నాటక రంగ సినీ కళాకారుడు కోట శ్రీనివాసరావు మృతి పట్ల భద్రాద్రి కళాభారతి వ్యవస్థాపకుడు అల్లం నాగేశ్వరరావు తన దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. కోటతో ఆయనకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నాడు. కళాభారతికి ఆహ్వానం నిమిత్తం కోటను కలుద్దామని ఆయన నివాసానికి వెళ్లినప్పుడు భద్రాచలం వస్తానని రామయ్యను దర్శించుకుంటానని అన్నారని, ఆ మాట ప్రకారం భద్రాచలం వచ్చారని, రామయ్యను దర్శించి సేవించారని అన్నారు. కోట శ్రీనివాసరావు మృతి సినీ రంగానికి తీరని లోటని అభిప్రాయపడ్డారు.

## వైభవోపేతంగా మరిడమ్మ జాతర మహోత్సవం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త: మండల కేంద్రమైన లక్ష్మీనగరంలో గల రెండేళ్లకు ఒకసారి నిర్వహించే గ్రామ దేవతల జాతర మహోత్సవం ఆదివారం వైభవోపేతంగా జరిగింది. జాతర మహోత్సవంలో భాగంగా తొలి పండుగగా మరిడమ్మ జాతర మహోత్సవాన్ని ఘనంగా ప్రారంభించారు. ఆదివారం ఉదయాన్నే అమ్మవార్ల ప్రతిరూపాలైన శక్తి స్వరూపాలు పూనకాలతో మేళ తాళాల నడుమ డప్పు, సన్నాయి వాయిద్యాలతో నృత్యాలు చేస్తూ ఘనంగా మరిడమ్మ తల్లికి ఆహ్వానం పలికారు. చేతిలో వేపాకు రెబ్బలు, ముఖమంతా పసుపుతో ఎర్రటి కుంకం బొట్టుగా ధరించి ఆదివారాశక్తులు నృత్యాలు చేస్తుంటే భక్తులు తన్మయత్వంతో పులకరించిపోయారు. అమ్మవార్లకు 108 బిందెలతో పసుపు, కుంకుమ కలిపిన నీళ్లతో నిండు స్నానాలు జలాభిషేకంగా గ్రామంలోని భక్తులు నిర్వహించారు. మధ్యాహ్నం మూడు గంటల నుంచి మరిడమ్మ తల్లికి పూజ గది వద్ద ప్రత్యేకమైన పూజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ మరిడమ్మ తల్లి స్వరూపంగా గరుడ దీపాన్ని అమ్మవారి స్వరూపంలో గల దేవర బాల శిరస్సును పెట్టుకొని గ్రామ పురవీధుల్లో అంగరంగ వైభవంగా ఊరేగింపుగా వెళ్లి భక్తుల ఇంట ప్రత్యేక పూజలను అందుకున్నారు. మరిడమ్మ వృక్షం వద్ద భక్తులు మొక్కులు చెల్లించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతర కమిటీ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ఘనమైన పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాతర కమిటీ, అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, దల్లి హరిబాబు, గోసుల వెంకటేశ్వరరావు, పిట్ట కృష్ణారెడ్డి, డింగి అప్పన్న, మద్ది రాము రెడ్డి, గుడ్ల రామ్మోహన్ రెడ్డి, అచ్చి శ్రీనివాస్ రెడ్డి,మామిడి రాజు, డింగి రాంబాబు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## అడవిలో వన్య ప్రాణులకోసం మొక్కలు నాటిన వెంకట్

బూర్గంపహాడ్, జూలై 14, ప్రభాతవార్త:



బూర్గంపహాడ్ మండల పరిధిలోని మణుగూరు భద్రాచలం క్రాస్ రోడ్ సమీపంలోని అడవి లో వన్యప్రాణులు,కోతులకోసం పండ్ల మొక్కలు సామాజికవేత్త బానోతు వెంకట్ తన స్నేహితులతో కలిసి నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోతులకు అడవులలో ఆహారం లభించకపోవడంతో జనసంచారక ప్రదేశాలలో ఊర్లలోకి చేరి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి కావున పండ్ల మొక్కలు నాటాలని నిర్ణయించుకున్నాం ప్రతి ఒక్కరు సామాజిక స్పృహతో అడవులలో పండ్ల మొక్కలు నాటి సంరక్షించి వన్య ప్రాణులను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అలాగే ప్రభుత్వం కూడా ప్రత్యేక చొరవ తీసుకోవాల్సిన అవసరం ఉందని రాబోయే రోజులల్లో పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని నిర్ణయించుకున్నాం అని తెలిపారు.అతనితో పాటు భూక్యా అశోక్, ఆవులయ్య తదితరులు పాల్గొన్నారు.

## భావిక జాదవ్‌ను అభినందించిన డీఎస్పీ సతీష్



సారపాక, ప్రభాతవార్త : యానంబైల్ జడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయుడు యూటీఎఫ్ మండల కార్యదర్శి బోడా అంబ్రికజాదవ్ కుమార్తె భావిక జాదవ్‌ను పాల్వంచ డీఎస్పీ సతీష్ ప్రత్యేకంగా అభినందించారు. శనివారం డీఎస్పీ కార్యాలయంలో జరిగిన తైక్వాండో అసోసియేషన్ బెల్ట్ ట్రేడింగ్ పరీక్షకు హాజరైన భావిక ప్రతిభ చూపి బెల్ట్ గ్రేడింగ్, సర్టిఫికేట్‌ను అందుకుంది. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ... భావిక మున్ముందు పోటీ పరీక్షల్లో సైతం తన విజయబావుట ఎగురవేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భాజపా సెన్సార్ బోర్డు రాష్ట్ర నాయకులు కన్నేదారి వరప్రసాద్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# కనకదుర్గ ఆలయంలో ఆషాడ మాస బోనాలు సమర్పణ

**-సమ్పపంచిన తోట కుటుంబం**

**ఖమ్మం కల్చరల్ జూలై 13 ప్రభాతవార్త:**

ఖమ్మం 47వ డివిజన్లో ఉన్న కనకదుర్గ ఆలయంలో ఆషాడ బోనాలు సమర్పించే దిశగా ఈరోజు 46,47 48వ డివిజన్ లో ని ప్రజలు అందరూ కలిసి 48 డివిజన్ కార్పొరేటర్ తోట గోవిందమ్మ రామారావు గార్ల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ప్రత్యేక పూజలు జరిపించి ఇంటి నుంచి బోనాలు ఎత్తుకొని డప్పు మేళాలతో, ఊరేగింపుగా వందలాది మందిరితో ఆ అమ్మవారీ కనకదుర్గమ్మ ఆలయంలో బోనాలు సమర్పిం చారు ఈ పండుగ సంబరాలను ఉద్దేశించి మాట్లాడుతూ అమ్మవారి కృపాకటాక్షములు మాకు, కుటుంబ సమానులైన మా డివిజన్ ప్రజలకు ఎల్లప్పుడూ ఉండాలని అమ్మవారి ఆశీస్సులతో మేము చల్లగా ఉండాలని కోరడం జరిగింది. అదేవిధంగా తెలంగాణలో ఉన్న ప్రజలందరూ సంతోషంగా ఉండాలని ఆ అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ప్రజలపై ఉండాలని ఈ సందర్భంగా వారు కోరినారు. ఈ కార్యక్రమంలో47 డివిజన్ కార్పొరేటర్ మాటేటి నాగేశ్వరరావు, మాటేటి కిరణ్, మరియు తోట రమేష్ కుమార్, డాక్టర్ లక్ష్మణ్ కుమార్, నిమ్మల నవీన్, ఆకుల సత్యం, మల్లెల నాగేశ్వరరావు,



మట్టి కిరణ్, నడిగుప్పుల సత్యనారాయణ, నాగేశ్వరరావు, బింగి రవి, రాము, వీరేశం, మాస్ మహేష్, వీరేందర్. తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ బోనాల పండుగలో పాల్గొన్న ప్రజలందరికీ తోట గోవిందమ్మ రామారావు దంపతులు ప్రజలందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసినారు.








## సాంబమూర్తి కి ఉత్తమ కోచ్ అవార్డు ప్రధానం

**ఖమ్మం విద్యా విభాగం జూలై13, ప్రభాత వార్త:**




తెలంగాణ రాష్ట్ర టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్, సెక్రెటరీ టేబుల్ టెన్నిస్ కోచ్ సాంబమూర్తి కి ఉత్తమ కోచ్ అవార్డు లభించింది. హైదరాబాద్ లో ఆదివారం జరిగిన రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ ఛాంపియన్ షిప్ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ ఖమ్మం నుంచి ఉత్తమ క్రీడాకారులను తయారు చేస్తున్నందుకు గాని ఉత్తమ కోచ్ అవార్డుతో సత్కరించారు. ఈ అవార్డును పురస్కరించుకొని ఖమ్మం జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు బాలసాని విజయ్ ఉపాధ్యక్షులు ఉప్పల్ రెడ్డి గౌరవాధ్యక్షులు డాక్టర్ కూరపాటి ప్రదీప్ , డాక్టర్ జంగాల సునీల్ , కొండా శ్రీధర్ , డాక్టర్ ప్రవీణ్ , జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు పరిటాల చలపతి, షేక్ మజ్వార్, గద్దల రామారావు, జోజీ చాకో, అనెం రాజేష్, రెడ్డి సాయి,ఇలాప్రోలు లాలయ్య, కామేశ్వరి, భవ్య చందు, లీగల్ అడ్వైసర్ లలిత, శివ,మనోహర్, రంగా వసంత నాయుడు, జిల్లా క్రీడా అధికారి సునీల్ కుమార్ రెడ్డి ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పుట్టా శంకర్, క్రిస్టోఫర్, వివిధ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు జిల్లా కోచ్ లు , క్రీడాకారులు సాంబమూర్తికి అభినందనలు తెలిపారు.

## వైద్య శిబిరం విజయవంతం

**ప్రభాతవార్త /ఖమ్మం :**



హైదరాబాద్ ఎల్బీనగర్‌లోని అగస్త్య హాస్పిటల్స్ మరియు శ్రీ కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య అన్నసత్రం ట్రస్ట్ కమిటీ (రిజి. నెం: 73/1997) సంయుక్త ఆధ్వర్యంలో ఖమ్మం వాసవి గార్డెన్స్, డాబాల బజార్‌లో ఆదివారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతంగా జరిగింది. ఈ శిబిరం చెరుకూరి కృష్ణమూర్తి అధ్యక్షతన 2025-2028 కాలానికి నూతనంగా ఏర్పడిన ట్రస్ట్ కమిటీ సభ్యుల సహకారంతో నిర్వహించగా ఈ శిబిరంలో వందలాది మంది ప్రజలుఆర్థోపెడిక్స్,జనరల్ మెడిసిన్,గ్యాస్ట్రోఎంటరాలజీ,న్యూరాలజీ,కార్డియాలజీ,ఫిజియోథెరపీ,సర్జికల్ గ్యాప్రో,ఎంటరాలజీ వంటి వైద్యసేవలు పొందారు. ఈ సందర్భంగా ఆగస్త్య ఆసుపత్రి సీఎండీ డా. ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఎండీ డా.రామ్‌కమల్‌లకు ట్రస్ట్ కమిటీ, వైద్యసేవలు పొందిన వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కమిటీకార్యదర్శి శ్రీ గోళ్ళ మురళీకృష్ణ, కోశాధికారి తేరాల ప్రవీణ్,ఉపాధ్యక్షులు పసుమర్తి సాంబశివరావు,ఉ కొధుమూరి మధుసూదన్ రావు, కురివెళ్ల లక్ష్మినారాయణ,ఆర్గనైజింగ్ కార్యదర్శులు పుల్లఖండం రమేష్, చెరుకూరి వీరభద్రరావు (ముత్తయ్య),సహాయ కార్యదర్శులు పాలవరపు కోటేశ్వరరావు, వందనపు శ్రీనివాసరావు, వేములపల్లి సీతారాంబాబుతదితరులు పాల్గొన్నారు.



## పాఠ్యాంశాలలో యోగ విద్యను ప్రవేశపెట్టాలి

**తెలంగాణ యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మరికంటి వెంకట్**

**ఖమ్మం కల్చరల్ జులై 13 ప్రభాతవార్త:**

కేజీ టు పీజీ విద్య బోధనలు యోగవిద్యను పాఠ్యాంశంగా ప్రవేశపెట్టాలని తెలంగాణ యోగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు మరికంటి వెంకట్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు ఆదివారం ఓ ప్రైవేట్ కళాశాలలో ఏర్పాటుచేసిన తెలంగాణ యోగా సంఘం ద్వితీయ రాష్ట్ర మహాసభ లలో ఆయన ప్రసంగించారు. సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించే యోగ ఎంతో ప్రాధాన్యత కూడిందని ఆయన వివరించారు. యోగమంత్రిత్వ శాఖ , యోగా కార్పోరేషన్ ఏర్పాటుచేసి యోగ సేవకులను గుర్తించి వారికి గౌరవ వేతనం ఇవ్వాలని ఆయన సూచించారు . చట్టసభల్లో యోగా ప్రతినిధులను గ్రామస్థాయి నుంచి జిల్లా నియోజకవర్గ స్థాయిలో నియమించాలని ఆయన సూచించారు. ఈ అంశాలనే మహాసభలో తీర్మానం చేసి ప్రభుత్వానికి నివేదించారు. ద్వితీయ మహాసభలు సందర్భంగా నూతన రాష్ట్ర కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మహాసభలో యోగా చార్య యోగ పరివార్ యోగా శిక్ష అవార్డులను యోగా గురువులకు అందజేశారు. యోగ సాధకులు యోగా ప్రదర్శనలు ఇచ్చారు ఈ కార్యక్రమంలో కేజీ టు పీజీ పాఠ్యాంశ సంచిక ను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోమాకుల సీతారాములు, పంజాల ఐలయ్య, వంజాకుల లక్ష్మీనారాయణ, యోగ మాస్టర్ వరలక్ష్మి సిహెచ్ కల్పన యోగ మాస్టర్ రమేష్ అశ్వక్ ఆర్యా, పిళె , హారిక లక్ష్మణ్ భద్రయ్య తదితరులు పాల్గొన్నారు



## రఘునాధపాలెం మండల కిసాన్ కాంగ్రెస్ కమిటీ ఎన్నిక

**ప్రభాత వా ర్త/ ఖమ్మం :**

రఘునాధపాలెం మండల కిసాన్ కాంగ్రెస్ కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు గ్రామంలోని అన్ని గ్రామాలకు కిసాన్ కాంగ్రెస్ కమిటీల అధ్యక్షులును కూడా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్ ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ల య రగర్ల హనుమంతరావు ఆత్మ కమిటీ చైర్మన్ సిరిశాల వెంకటేశ్వర్లు, రఘునాధపాలెం మండల కాంగ్రెస్ కమిటీ అడహాక్ కమిటీ కన్వీనర్ వాంకుడోతు దీపక్ నాయక్ లు మాట్లాడుతూ ....రైతుల గురించి పట్టించుకునే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమేనని రైతు భరోసా ఇవ్వటంతో రైతులు సంతోషంగా ఉన్నారని ,సన్న బియ్యం బోనస్ తొ నిజంగా కష్టపడే రైతులకు మాత్రమే లబ్ధి చేకూరుతుందని ముందు ముందు కూడా రైతుల కోసం ప్రభుత్వం అనేక రకాల పథకాలు ప్రవేశపెడుతుందని అన్నారు. బిజెపి ప్రభుత్వం నల్ల చట్టాలు తెచ్చి వ్యవసాయ రంగాన్ని కార్పొరేషన్ పాలు చేయాలని ప్రయత్నం చేసిందని టిఆర్ఎస్ బిజెపి రెండు ఒకటేనని ప్రజలు వాటిని నమ్మవద్దని అన్నారు ఈ వారం రోజుల్లో జిల్లా స్థాయిలో గ్రామ కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుల శిక్షణ కార్యక్రమం ఉంటుందని ఈ కార్యక్రమానికి జిల్లా నుంచి అన్ని గ్రామ కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్గొనాలని అందుకే గ్రామీణ ప్రాంతాల నుండి గ్రామ కమిటీలు కూడా వేస్తున్నామని అన్నారు ఈ శిక్షణ శిబిరానికి జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులు ఎమ్మెల్యేలు కార్పొరేషన్ చైర్మన్లు రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు అన్వేష్ రెడ్డి రాష్ట్ర వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి లు హాజరవుతారని తెలిపారు . ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొంటెముక్కల నాగేశ్వరరావు మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు రేమళ్ల రమేష్ రఘునాధపాలెం సొసైటీ చైర్మన్ తాత రఘురాం, ఈర్లపూడి సర్పంచ్ కేలోతు దేవ్ సింగ్, మాలోతు రాము చేవగాని రామారావు, కాసిన్ని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## రాయల చంద్రశేఖర్ పదమ వర్ధంతి సభను జయప్రదం చేయండి


**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంద కేంద్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు సంయుక్త కిసాన్ మోర్చా ఎస్కేయం అ ఖిలభారత రైతు సంఘం (ఏఐయుకెఎస్) జాతీయ నాయకులు కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ ప్రథమ వర్ధంతి సభను జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంద భద్రాచలం డివిజన్ నాయకులు, వ్యవసాయ కార్మిక సంఘం భద్రాచలం డివిజన్ కార్యదర్శి దాసరి సాయన్న, మండల నాయకులు కొరసారాంశెట్టి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రథమ వర్ధంతికు సంబంధించిన పార్టీ, రాష్ట్ర కమిటీ ముద్రించిన గోడ పత్రికలను ఆర్లగూడెంలో ఆవిష్కరించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.. పార్టీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 16న ఇల్లందులో స్మారక స్థూపం ఆవిష్కరణ, ప్రదర్శన వర్ధంతి సభను నిర్వహించడం జరుగుతుందని,కావున పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొరసా రాంబాబు,కే.నగేష్,లక్ష్మి,సావిత్రి, రామలక్ష్మి, కన్నయ్య, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



## కడుపుమంటతోనే తప్పుడు ఆరోపణలు

**- మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్**



మణుగూరు, ప్రభాతవార్త, జూలై 13 :

పినపాక నియోజకవర్గంలో పేదోళ్లకు ఇండ్లు మంజూరుచేస్తే కార్పొరేట్‌శక్తులకు కొమ్ముకాసే బీజేపీ నాయకులు కడుపుమంటతోనే తప్పుడు ఆరోపణలు చేస్తునానననరని మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్ అన్నారు. ఆయన ఆదివారం స్థానిక కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఇందిరమ్మ ఇండ్లపై బీజేపీ నాయకులు నోటికొచ్చినట్లు మాట్లాడడం సిగ్గుమాలిన చర్య అన్నారు. దమ్ముంటే మీడియాముఖంగా సాక్షాదారాలతో నిరూపించాలన్నారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అర్హులైన పేదలకు పార్టీలకతీతంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరుచేస్తుంటే ఏ రకంగానైనా కాంగ్రెస్‌పార్టీపై నిందలువేయాలనే ఉద్ధేశ్యంతో బీజేపీ నాయకులు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ఉనికికోసమే తప్పుడు ఆరోపణలని, ఇప్పటికైనా చౌకబారు ఆరోపణలు మానుకోవాలని బీజేపీ నాయకులను ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు శివసైదులు, నీలకంఠేశ్వరస్వామి ఆలయ చైర్మన్ కూచిపూడి బాబు, యూత్‌అధ్యక్షులు తరుణ్‌రెడ్డి, మహిళా అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య, పాల్వంచ రాములు, రహీంపాష, మాదాడి రాజేష్, చింతల కృష్ణ, పల్లం నాగేశ్వరరావులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో మంచినీరు లేక అవస్థలు

**- మణుగూరు పట్టణ సీపీఐ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్**




మణుగూరు, ప్రభాతవార్త, జూలై 13 :

మణుగూరు మున్సిపాలిటీలోని పలుగ్రామాల్లో మంచినీరు లేక ప్రజలు అవస్థలు పడుతున్నారని మణుగూరు పట్టణ సీపీఐ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్ అన్నారు. ఆయన ఆదివారం స్థానిక సీపీఐ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. పదిరోజుల నుంచి మున్సిపాలిటీలో మంచినీటి సరఫరా లేక ప్రజలు ఇబ్బందులుపడుతున్నా అధికారులు పట్టించుకోవడంలేదన్నారు. వాటర్‌ట్యాంకర్ల ద్వారా మంచినీటి సరఫరా చేయాలని లేనిపక్షంలో సీపీఐ ఆధ్వర్యంలో పెద్దఎత్తున మున్సిపాలిటీ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో చింతల దశరథం, తోట రమేష్, ఎస్కే నాయుడు, కన్నెబోయిన ప్రసాద్, బోశెట్టి సంపత్, ఆదర్ల రాములు, సదానందం, సోందె కుటుంబరావు పాల్గొన్నారు.

## ఆరోగ్యమే మహాభాగ్యం

**- సీనియర్ వెల్‌నెస్ లైఫ్‌కోచ్ వై.వీరనాగరాజు**




మణుగూరు, ప్రభాతవార్త, జూలై 13 :

ఆరోగ్యమే మహాభాగ్యమని, మన ఆరోగ్యం మనచేతుల్లోనే ఉందని విజయవాడకు చెందిన సీనియర్ వెల్‌నెస్ లైఫ్‌కోచ్ వై.వీరనాగరాజు అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు ఏరియా పీవీకాలనీ గోల్డెన్ ఫంక్షన్‌హాలు నందు హెల్తీఅండ్‌హ్యాపీ లైఫ్‌స్టైల్ మణుగూరు వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆరోగ్య అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. మారుతున్న కాలంలో పెరుగుతున్న కాలుష్యం, కల్తీ ఆహారపదార్థాలు, శారీరకశ్రమ లేకపోవడం, మానసిక ఒత్తిడి, సరైన ప్రోటీన్లతో కూడిన ఆహారం తినకపోవడంతో మనిషి అనేక శారీరక రుగ్మతలు ఎదుర్కొంటూ అనారోగ్యం పాలవుతున్నారన్నారు. ముఖ్యంగా కొవ్వు పదార్థాలు, అమిత ఆహారం, దూమపానం, మధ్యపానం, నిద్రలేమి వంటి కారణాలతో అనారోగ్యం పాలవుతున్నారని, అన్నింటిపైనా అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ప్రతివ్యక్తి మంచి ఆరోగ్య జీవితం కోసం ఆరోగ్యంపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్తీఅండ్‌హ్యాపీ లైఫ్‌స్టైల్ సభ్యులు అబ్దుల్‌రవూఫ్, షాకీరా, పద్మావతి, శ్రీనివాస్, సంధ్య, వెంకమ్మ, వరలక్ష్మి, బాబు, భాస్కర్, రామలక్ష్మి, భవానీ, నర్సింహారావు, ఎస్డీ నాసర్‌పాష, జమీలాబేగం, ఎండీ.షాబుద్ధీన్, ఆవుల నాగరాజు, మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లపై అడ్డువస్తె పుట్టగతులు ఉండవు!!

**- ఆందోళనకు దిగిననార్లాపు రంప్రజలు, ఇందిరమ్మ ఇండ్లువస్తె బడేనాగ జ్యోతికికుట్ర ఎందుకో?**

**- పేదలకు ప్రభుత్వం ఇండ్లుఇస్తె కుట్రలు, కుతంత్రాలె**

**- సీతక్కపై ఆరోపిస్తె ప్రజల తిరు గుబాటు తప్పదు**

**- నార్లాపురంలో దర్నాకు దిగిన ప్యజలు కాంగ్రేసు నాయకులు**



మేడారం ప్రభాతవార్త (జూలై 13):

నార్లపూర్ గ్రామ ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లు వస్తే ఇంత కక్షయ ఎందుకు నాగజ్యోతి. గ్రామ అభివృద్ధికి అడ్డుపడితె బాగుండదని ప్రజలు కాంగ్రేసు నాయకులు హెచ్చరించారు. మండలంలోని నార్లాపురంలో ఆదివారం దర్నాకు దిగారు ఈసందర్బంగా మాట్లాడు తూ మంత్రీ సీతక్క గారి మీద చేస్తున్న విమర్శలు ఆపి ఇందిరమ్మ ఇండ్ల పై కలెక్టర్ గారికి ఇచ్చిన ఫిర్యాదును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు , గ్రామ ప్రజలు... గత పదేండ్ల బీ ఆర్ ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు నార్లాపుర్ గ్రామానికి ఎన్ని డబుల్ బెడ్రూమ్ ఇండ్లు ఇచ్చారో చెప్పాలన్నారు బడే నాగ జ్యోతి జెడ్పీ వైస్ చైర్మన్ గా , జెడ్పీ చైర్మన్ గా పదవులలో ఉండి ములుగు జిల్లాకే కాదు , మా నార్లాపుర్ గ్రామానికి ఏం చేశారో , చెప్పాని డిమాండ్ చేశారు ఏ కుటుంబానికి అండగా ఉన్నారో చెప్పాలన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మా గ్రామానికి 30 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయి. ఇంకా మరో 10 ఇందిరమ్మ ఇండ్లు ఇస్తరని మంత్రీ సీతక్క మాట ఇచ్చారు. బడే నాగ జ్యోతి వచ్చిన ఇందిరమ్మ ఇళ్ల ను రిజక్ట్ చెయ్యాలని చూస్తున్నారు, మీరు మా గ్రామాన్ని అభివృద్ధి చేయకున్నా పర్వాలేదు కానీ , జరగబోయే గ్రామ అభివృద్ధికి అడ్డుపడకండన్నారు.బడే నాగ జ్యోతి రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క పై ఆరోపణలు చేయడం పద్ధతి కాదన్నారు ఆదివారం ఈరోజున తాడ్వాయి మండలం , నార్లపూర్ గ్రామంలో మంత్రి సీతక్క పై బడే నాగ జ్యోతి చేస్తున్న అసత్య ఆరోపణలకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా గత సంవత్సరం వరదలు వచ్చినప్పుడు కూడా కనీసం మా ఊరికి వచ్చి ఏ కుటుంబాన్ని కూడ పరామర్శించిన సందర్భం లేదు , గత కొన్ని రోజులుగా మంత్రీ సీతక్క ని విమర్శించడం పనిగా పెట్టుకొని అసత్య ఆరోపణలు చేస్తూ చిల్లర రాజకీయాలు చేయడం మంచి పద్ధతి కాదు అనీ అన్నారు. సీతక్క మాకు ఏ కస్టం మచ్చిన అండగా ఉంటుందని, కరోనా సమయంలో మరియు వరదలు వచ్చినప్పుడు స్వచ్ఛంద సంస్థల ఆద్వర్యంలో మాకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారన్నారు. కనీసం బడే నాగ జ్యోతి మా గ్రామానికి తట్టెడు మట్టి కూడ పొయ్యలేదని దుయ్యబట్టారు. . కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ఓర్చుకోలేక అసత్య ఆరోపనలు చేస్తూ చిల్లర రాజకీయాలు చేయడం సిగ్గుచేటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో తాడ్వాయి మండల ఉపాధ్యక్షులు ఇప్ప నాగేశ్వర్ రావు , గ్రామ కమిటీ అధ్యక్షులు రాపోలు సంజీవ రెడ్డి , మాజీ ఎంపిపి ఎనగంటి రామయ్య , మొక్క దుర్గయ్య , ఎనగంటి నరేష్ , బొజ్జ అరుణ్ , మడకం శోభన్ , మాజీ ఉపసర్పంచ్ తొలెం సమ్మయ్య , తోలెం కుష్ణ , కల్వల సమ్మయ్య , ఆకుల సమ్మయ్య , జీడి రాజు , కారెంగుల రాంబాబు , నునావత్ శ్రీను , పస్తం నర్సయ్య , మహిళా నాయకురాలు బుర్రి అరుణ , ఎనగంటి రజిత , మంచీకట్ల రాజమ్మ , నూనవత్ అనుష , కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




## రేగాను పరామర్శించిన టియుడబ్ల్యూజే ఐజేయు బృందం

కరకగూడెం, ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాతృమూర్తి రేగా నర్సమ్మ ఇటీవల మరణించారు. ఈ నేపథ్యంలో టియుడబ్ల్యూజే ఐ జే యు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేతలు రేగా కాంతారావును ఆదివారం నాడు కరకగూడెం వారి స్వగృహంలో పరామర్శించారు. పరామర్శించిన వారిలో అధ్యక్షుడు ఇమంది ఉదయ్ కుమార్,ఆర్గనైజింగ్ సెక్రటరీ ఏర్పుల సుధాకర్ రావు, జిల్లా ఉపాధ్యక్షుడు వంగూరి నాగేశ్వరరావు,మణుగూరు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పిండిగ వెంకట్,బిఆర్ఎస్ సోషల్ మీడియా జిల్లా అధ్యక్షులు కర్నే మురళి,ఐజేయు నాయకులు నాగేందర్ లు పాల్గొన్నారు.

## క్యూ న్యూస్ కార్యాలయంపై దాడి అప్రజాస్వామికం

**- బిడబ్ల్యుసి నియోజకవర్గ కన్వీనర్ బోడ్డు ఏసుబాబు**



పినపాక ప్రభాతవార్త, జూలై 13:

క్యూ న్యూస్ కార్యాలయం పై జరిగిన దాడి అప్రజాస్వామికమని, ఇలాంటి ఘటనలు పత్రికా స్వేచ్ఛను హరించి వేస్తాయని, ప్రజాస్వామ్య దేశంలో భావవ్యక్తీకరణ హక్కు ప్రతి ఒక్కరికి ఉందని ఆ హక్కును హరించేలా బిఆర్ఎస్ నాయకులు వ్యవహరించటం సిగ్గుచేటని బిడబ్ల్యుసి నియోజకవర్గ కన్వీనర్ బొడ్డు ఏసుబాబు అన్నారు.ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ గతంలో ఒక ప్రముఖ ఛానెల్ పై దాడి చేసిన విషయాన్ని గుర్తు చేస్తూ బిఆర్ఎస్ నాయకులు రౌడీ రాజకీయాలను మానుకోవాలని లేని పక్షంలో ప్రజాస్వామ్య దేశంలో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు.ఛానల్ కార్యాలయాలపై దాడులు చేయటం, బిఆర్ఎస్ పార్టీ నాయకులు దాడులు ఖండించకపోవడం వారి వ్యవహార శైలికి అద్దం పడుతుందని, దాడులు చేసిన వారిపై పోలీస్ శాఖ తగిన చర్యలు తీసుకోవాలని అయన కోరారు.

## పినపాక ఎమ్మెల్యేను కలిసిన ఎస్సై సురేష్

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 13 :

మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ నందు ఆదివారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఏడూళ్లబయ్యారం ఎస్సై పి.సురేష్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## సంజీవ్ నాయక్‌ను కలిసిన బిఆర్ఎస్ నాయకులు

ఇల్లందుటౌన్, జూలై 13, ప్రభాతవార్త:

బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు భూక్యా సంజీవ్ ను కోదాడలోని ఆయన స్వగృహంలో ఆదివారం ఇల్లందు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కలిశారు. నియోజకవర్గంలోని పలు సమస్యలు, త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల గురించి చర్చించారు. రానున్న ఎన్నికల్లో కేసీఆర్ నాయకత్వంలో ఇల్లందు నియోజకవర్గంలో బిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ శ్రేణులకు తాను ఎల్లవేళలా అండగా ఉంటానని సంజీవ్ నాయక్ తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అబ్దుల్



నబీ, లలిత్ కుమార్ పాసి, చీమల సత్యనారాయణ, నారపాక వసంత్, సన రాజేష్, ఇమ్రాన్, ఉపేందర్, సుందరగిరిజన శ్రీను, రఫీ, యాకయ్య తదితరులు ఉన్నారు.




## ఇల్లందులపాడులో ఆషాడ బోనాల ఉత్సవం

**- ఆషాడ బోనాల ఉత్సవాల్లో మాజీ ఎమ్మెల్యే హరిప్రియా**

ఇల్లందు,అర్బన్, జూలై 13, ప్రభాతవార్త :



ఆషాడమాస భువన ఉత్సవాల్లో భాగంగా ఇల్లందులపాడు కాళికామాత ఆలయ పరిధిలోని పిల్లలు పాడు మహిళా మండలి ఆదివారం ఆషాడ బోనాలతో అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తిశ్రద్ధలతో శివ సత్తుల పూనకాలు మేళా తాళాల మధ్య భక్తులతో కలిసి అమ్మవారికి బోనం సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ బోనం ఎత్తుకొని కాళికామాతకి మొక్కులు చెల్లించారు ఇది ఇలా ఉండగా చెరువు కట్ట వద్ద గల శ్రీ పెద్దమ్మ తల్లి అమ్మవారి ఆలయం నందు జరిగినటువంటి ఆషాడ బోనాల కార్యక్రమం లో సైతం ఆమె పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, ఆ అమ్మవారి ఆశీస్సులు ఇల్లందు



నియోజకవర్గ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండే ప్రజలందరూ సుభిక్షంగా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డిండిగాలా రాజేందర్, సిలివేరు సత్యనారాయణ, ఇల్లందు పట్టణ బి ఆర్ ఎస్ మహిళా అధ్యక్షురాలు నెమలి ధనలక్ష్మి, మహమ్మద్ జాఫర్ హుస్సేన్, సోషల్ మీడియా, యువజన విభాగం గిన్నారపు రాజేష్, సత్తాల హరికృష్ణ, కాసాని హరి ప్రసాద్ యాదవ్, సోషల్ మీడియా, యువజన విభాగం నాయకులు మహేందర్, మున్సిపల్ మాజీ వార్డ్ కౌన్సిలర్లు వాంగుడోత్ తార, ఇల్లందు మండల ప్రధాన కార్యదర్శి ఖమ్మంపాటి రేణుక, ఉపాధ్యక్షురాలు కడగళ్ల, నారాయణమ్మ, పింక్ లోడు, మదర్ బి, కుమారి మోనిక, ఇల్లందు పట్టణ యువజన నాయకులు ఎస్.కె చాంద్ పాషా, చిన్నారి,నెమలి నిఖిల్, వార రమేష్, బోల్ల గోపి, రఘువీర్ రెడ్డి, కొండూరు రవికాంత్ ,దుంపటి కృష్ణయ్య,బజారు సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు

## 43 ఏళ్ల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు



ఇల్లెందు, అర్బన్, జూలై 13, ప్రభాతవార్త:

పట్టణంలో 14 నెంబర్ బస్తీ మోహల నెంబర్ 16 స్కూల్ 43 సంవత్సరల క్రితం ఏడో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు సమ్మేళనం ఏర్పాటు చేసుకొని ఆదివారం వారు చదువుకున్న స్కూల్లో ఆత్మీయంగా కలుసుకొని ఒకరినొకరు పలకరించుకున్నారు. ఉద్యోగరీత్యా వివాహ నిత్య ప్రాంతాల్లో నివాసం ఉంటున్న వీరంతా సమ్మేళ దృశ్య ఇక్కడకు విచ్చేసి కలుసుకొని యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మొదటిగా మా గురువులు, విద్యార్థులు చనిపోయిన వారికి సంతాపం తెలియజేసి మోనం పాటించారు ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో జరుపుకోవాలని నిర్ణయించుకున్నాం కార్యక్రమానికి అందరూ విచ్చేసినందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుకున్నారు.

## ఎంవిటిసి కార్యాలయాన్ని ప్రారంభించిన జీఎం

ఇల్లందు అర్బన్ జూలై 13, ప్రభాతవార్త :



24 ఏరియాలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎం వి టి సి కార్యాలయాన్ని ఏరియా జీఎం వీ కృష్ణయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ( ఎన్ వి టి సి మైనింగ్ ఒకేషనల్ ట్రైనింగ్ సెంటర్ (గనుల వృత్తి శిక్షణ కేంద్రం) భవన్న నాడు ఇల్లందు ఏరియాలో 21 ఏరియా నెలకొల్పడం జరిగిందని, పరిస్థితుల దృష్ట్యా గానుల విస్తరిస్తున్న ప్రాంతాల నుంచి వాటిని తొలగించి సురక్షితమైన 24 ఏరియా లోని పాత డిస్పెన్సరీ హాస్పిటల్ లోకి మార్చడం జరిగిందన్నారు. ఉద్యోగులకు పనిలపాటు ఉండే విధంగా అతి సమీపంలో 24 ఏరియా లోనే ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉద్యోగులు తమ శిక్షణా తరగతులను




ఆనందంగా ఆహ్లాదంగా నేర్చుకోవడానికి డిజిటల్, నూతన ఫర్నిచర్స్, యల్.ఇ.డి. టి.వి. కూడా ఏర్పాటు చేసేయమన్నారు. గతంలో యం.వి.టి.సి. చాలా దూరంగా ఉండేదని ఇప్పుడు ఆ దూరాన్ని మరింత దగ్గరగా చేసి 24 ఏరియాలో ఏర్పాటు చేశామని అన్నారు. ముఖ్యంగా మహిళలకు యం.వి.టి.సి కి వెళ్లాలంటే చాలా ఇబ్బందిగా ఉండేది సాయంత్రం వేళలో మహిళలకు ఇబ్బందికరంగా అసౌకర్యంగా ఉండేది కనుక 24 ఏరియాలోకి యం.వి.టి.సి.ని మార్చడం జరిగిందని ఉద్యోగులు అందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో యస్వోటు జియం రామస్వామి, అధికారుల సంఘం అధ్యక్షులు ఎ.జి.శివ ప్రసాద్, గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ నజీర్ అహ్మద్, ప్రాతినిధ్య సంఘం జే.వెంకటేశ్వర్లు, ఇతర ఉన్నత అధికారులు ఏజియం(ఐఇ) గిరిధర్ రావు, ప్రాజెక్ట్ ఆఫీసర్ కృష్ణ మోహన్, ఏరియా ఇంజనీర్ ఆర్.వి.నరసింహ రాజు, డిజియం (సివిల్)రవి కుమార్, డిజియం (యఫ్ ఎ) మధుబాబు, డిజియం (ఏరియా వర్క్ షాప్) నాగరాజు నాయక్, రాంమూర్తి, దిలీప్ కుమార్, అంజి రెడ్డి, ఆర్.సుధాకర్, నాగేశ్వర్ రావు, శ్యాం ప్రసాద్, సుధాకర్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## జర్పుల రాజ్‌కుమార్ జన్మదిన వేడుకలు



ఇల్లందు టౌన్, జూలై 13, ప్రభాతవార్త:

యువతకు ఆశాకిరణమైన ఖమ్మం జిల్లా సింగరేణి మండలం పోలంపల్లి గ్రామానికి చెందిన జర్పుల రాజ్‌కుమార్ జన్మదిన వేడుకలను ఆదివారం ఆ ప్రాంత ప్రజలు జన్మదిన కేకును కట్ చేసి ఘనంగా నిర్వహించారు. జర్పుల రాజ్‌కుమార్ అతి చిన్న వయసులోనే ఎంతోమందికి ఉపాధి కల్పించి, స్థానిక యువతకు ఆశాకిరణంగా నిలిచిన యావత్ పోలంపల్లి గ్రామ పంచాయతీతో పాటు చుట్టుపక్కల ఏజెన్సీ గ్రామాల ప్రజలు, యువకులు, గ్రామ పెద్దలు కొనియాడారు. జర్పుల రాజ్‌కుమార్ భవిష్యత్తులో మరెన్నో ఉపాధి అవకాశాలు కల్పించి, యువత భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని కోరారు. జర్పుల రాజ్‌కుమార్ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ధరావత్ ఆలు, గోప, రమేష్, రాందాస్, వీరభద్రం, కుమార్, గాంధీ, మాన్సింగ్, పూర్ణచందర్, రాజు, తదితరులు పాల్గొన్నారు.



## కారేపల్లి క్రాస్ రోడ్డు వద్ద ఎర్రమ్మ తల్లికి బోనాలు

కారేపల్లి జూలై 13 ప్రభాతవార్త :



సింగరేణి మండల పరిధిలో గల కారేపల్లి క్రాస్ రోడ్డు వద్ద ఆదివారం బోనాల పండుగ వేడుకను గ్రామస్తులు ఘనంగా జరుపుకున్నారు. మహిళలు అమ్మవారికి ఇంటి వద్ద వివిధ రకాల నైవేద్యాలు తయారు చేశారు.డప్పు వాయిద్యాల నడుమ కుటుంబ సమేతంగా సంప్రదాయ దుస్తులను ధరించి బోనాలు ఎత్తుకొని గ్రామ నడిబొడ్డులో గల ఎర్రమ్మ తల్లి దేవాలయం వద్దకు చేరుకున్నారు. అనంతరం అమ్మవారికి బోనాలను సమర్పించిన తర్వాత ప్రత్యేక పూజలు



నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.ఏడాది వర్షాలు సమృద్ధిగా పడి పంటలు పండాలని, గ్రామంలోనే ప్రతి ఒక్కరు చల్లగా ఉండాలని కోరుకుంటూ పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూజారి ప్రకాష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఫించన్లు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్

**- దళిత రత్న అవార్డు గ్రహీత నెమలి నర్స**

ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):

పద్మశ్రీ అవార్డు గ్రహీత భారతదేశ పీడిత వర్గాల దిక్సూచి మాన్యులు మందకృష్ణ మాదిగన్న ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ ములుగు జిల్లా ఇన్చార్జ్ చాతాల్ల రమేష్ సూచనల మేరకు మేరకు మండలంలోని నల్లకుంట గ్రామంలోని వెలిసోజు ప్రేమ్ సాగర్ గత నాలుగు నెలలుగా రక్తహీనత కండరాల క్షీణతతో బాధపడుతూ మంచానికే పరిమితం బాధాకరమని ఎమ్మార్పీఎస్ జాతీయ నేత దళిత రత్న అవార్డు గ్రహీత నెమలి నర్సయ్య బాధాకరం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆ కుటుంబాన్ని పరామర్శించి నెమలి నర్సయ్య మాట్లాడుతూ.. ఈ దేశంలో ముఖ్యంగా ఉభయ తెలుగు రాష్ట్రాలలో అన్ని కులాలలో, మతాలలో ఉన్నటువంటి వికలాంగులకు పెన్షన్ హెచ్చింపు పోరాటం చేసి నేడు నాలుగు వేల రూపాయలు పొందుతున్న వికలాంగులకు పెన్షన్ హెచ్చింపు పై భారత కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వికలాంగుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మీద వికలాంగులతో యుద్ధానికి సిద్ధం చేస్తున్న వికలాంగుల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఆవేదన అనుసరించి నేడు నల్లకుంట గ్రామంలో అత్యంత పేదరికంలో కడు వడ్రంగి కుటుంబంలో జన్మించిన ప్రేమ్ సాగర్ కుటుంబాన్ని అన్ని రాజకీయ పార్టీల మేధావులు సందర్శించి ఆర్థికంగా సహకరిస్తూనే ప్రధానంగా రాష్ట్ర ప్రభుత్వం ఆ కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధితో పాటు, ప్రతి నెల పెన్షన్ అందించే విధంగా ఆ కుటుంబానికి అండగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో వచ్చే నెల ఆగస్టు మాసంలో జరగబోవు రక్తహీనత కండరాల క్షిణత, వ్యాధిగస్థులకు లకు పెన్షన్ తో వికలాంగులకు పెన్షన్ హెచ్చింపు పై జరగబోవు యుద్ధంలో తెలంగాణలో అన్ని వర్గాల మహాజన బిడ్డలైన పేదలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, మహాజన సోషలిస్ట్ పార్టీ ములుగు జిల్లా ఉపాధ్యక్షులు కడపాక శ్యామ్, తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు మునిగాల రాజు గౌడ్, విశ్వకర్మ హక్కుల పోరాట నాయకులు వెలిశోజు శ్రీరామ్, రమణాచారి, నమిండ్ల కుమారస్వామి, వడ్రంగి హక్కుల పోరాట మహిళ విభాగ నాయకురాలు లతక్క తదితరులు పాల్గొన్నారు.

## సీతక్క కృషితోనే పోచాపురం ఆసుపత్రీ,,!!

**- గిరిజనులంతా ఆరోగ్యంతో ఉన్నం**

**- అడవిబిడ్డలకు ఈ ఆసుపత్రినే దిక్కైంది**

**- అలెం అప్పయ్య ఆద్వర్యంలో ఆసుపత్రి సేవలు**

**- సీతక్క రుణం తీర్చుకోలేనిది**

మేడారం ప్రభాతవార్త జూలై 14:

సీతక్క కృషితోనే పోచాపురంలో కంటైనర్ ఆసుపత్రి ఏర్పాటైందని గ్రామస్తులు,వైద్యులు అన్నారు తాడువాయి మండలంలోని కోడిశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నార్లాపురం ఏరుయాపరిధిలో మారుమూల ప్రాంతమైన పోచాపూర్ గ్రామం నందు, గౌరవనీయులు పంచాయతీరాజ్ మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు శ్రీమతి దనసరి సీతక్క, మారుమూల గ్రామాలలోని గిరిజన ప్రజలకు వైద్య సదుపాయాలు అందించాలనే దృక్పథంతో మరియు జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్ ,అప్పటి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ . అప్పయ్య ప్రత్యేక చోరువతో కంటైనర్ వైద్య సదుపాయం లోని భాగంగా, అదనపు ఆరోగ్య ఉప కేంద్రాన్ని ఏర్పాటు చేసుకొని సంవత్సరం అయిన సందర్భంగా ప్రత్యేక ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించామని ,కొడిశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి మరియు జిల్లా అసంక్రమిక వ్యాధుల నియంత్రణ ప్రోగ్రాం అధికారి డాక్టర్. పవన్ కుమార్ తెలిపారు. ఈ ఈ కంటైనర్ వైద్య సదుపాయము అనేది రాష్ట్రంలో ప్రథమంగా ఇక్కడే ఏర్పాటు అయిందని అయిందని తెలుపుతూ, ఏర్పాటుచేసి ఒక్క సంవత్సరం కాలం అయిన సందర్భంగా, ప్రత్యేక ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించమని డాక్టర్ పవన్ కుమార్ తెలిపారు. పోచాపూర్ కంటైనర్ అదనపు ఉపకేంద్రం ద్వారా 2984 మందికి వైద్య సేవలు అందించామని దీనిలో 457 మందికి జ్వర పీడితులు ఉన్నారని వీరందరికీ ఆర్డిటి రక్త పరీక్షలు నిర్వహించగా 8 మలేరియా పాజిటివ్ కేసులను గుర్తించామని వారందరికీ చికిత్సను అందజేసి నయం చేశామని దానితోపాటు 12 గర్భిణీ స్త్రీలకు రెగ్యులర్ గా పరీక్షలు నిర్వహిస్తున్నామని, (7) ఏడుగురు పాలు ఇచ్చి తల్లులకు తల్లిపాల ప్రాముఖ్యత గురించి మరియు పిల్లలకు వ్యాధి నిరోధకట్టికాలు ఇస్తున్నామని వైద్యాధికారి డాక్టర్ పవన్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కొడిశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్వైజర్ బాలు ,ఫార్మసీ ఆఫీసర్ వెంకట్, ఆరోగ్య కార్యకర్త సీతారామరాజు, ఏఎన్ఎం కృష్ణవేణి, ఆశా కార్యకర్తలు సులోచన, పుష్పలత, శ్యామల మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నేడు టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం

*హాలియా, ప్రభాతవార్త, జూలై 13:*

టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశాన్ని సోమవారం హాలియా లోని మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ నివాసంలో నిర్వ హిస్తున్నట్లు అనుమల మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ శాసనసభ్యులు నోములభగత్ మరియు ఆప్కాబ్ మాజీ చైర్మన్ ఎడవెల్లి విజేందర్ రెడ్డి హాజరు కానున్నారు. కావున మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు కార్యదర్శులు మరియు ముఖ్య నాయకులు సీనియర్ నాయకులు తప్పకుండా హాజరు కావాలని కోరారు.

## ఓపెన్ పదవ, ఇంటర్ అడ్మిషన్లు ప్రారంభం

**హాలియా, ప్రభాతవార్త, జూలై 13:** తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ (టి ఓ ఎస్ ఎస్) ఆధ్వర్యంలో ఓపెన్ టెన్త్ , ఇంటర్ అడ్మిషన్ పొందేందుకు అవకాశం కలదని హాలియా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుండ కృష్ణమూర్తి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. చదువు మధ్యలో ఆపేసిన వారు,ఆర్థిక ఇబ్బందులతో రెగ్యులర్ చదువు కొనసాగించలేని వారు ఓపెన్ టెన్త్ తీసుకోవడానికి అవకాశం ఉన్నదని, టెన్త్ క్లాస్ పాస్ అయిన వారు ఓపెన్ ఇంటర్ చేసుకునే అవకాశం ఉన్నదని తెలిపారు. కోర్సులు ఎం ఈ సి, సీఈసీ , హెచ్ ఈ సి ఇంగ్లీషు మీడియం మరియు తెలుగు మీడియం కలదని, ఇంటర్ ఒక సంవత్సరంలో పూర్తిచేసుకునే అవకాశం ఉందన్నారు. ఓపెన్ టెన్త్ ఇంటర్ అడ్మిషన్స్ పొందాలనుకునేవారు 9010750686 ఫోన్ నెంబర్ను సంప్రదించాలని కోరారు. అప్లికేషన్ కొరకు కావలసిన సర్టిఫికెట్లు పదవ తరగతి కొరకు టి సి, కులం సర్టిఫికెట్, ఆధార్ కార్డు జిరాక్స్, ఫోటోలు ఇంటర్మీడియట్ కోసం పై సర్టిఫికెట్లతో పాటు పదవ తరగతి మెమో తీసుకురావాలని తెలిపారు.

## ఈనెల 15న ఆర్యవైశ్య సంఘం రాజకీయ సదస్సు

**నల్లగొండ, ప్రభాతవార్త, జూలై 13 :** ఈనెల 15న జిల్లా కేంద్రంలోని ఆర్యవైశ్య సంఘం భవనంలో ఆర్యవైశ్య సంఘం రాజకీయ సదస్సును నిర్వహిస్తున్నట్లు ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు తేలు కుంట్ల చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీ మశెట్టి శ్రీనివాస్, ఆర్య సంఘం మహిళ విభాగం అధ్యక్ష రాలు నాంపల్లి భాగ్య ను ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సులో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేయాలనుకున్న ఆసక్తి ఉన్న అభ్యర్థులు తమ అభిప్రాయాలను చర్చించవచ్చు అని ఆసక్తి ఉన్న అభ్యర్థుల జాబితా సమావేశంలో రూపొందించనున్నామని తెలిపారు .ఈ సమావేశాన్ని ముఖ్యమైన సమావేశం గా భావించి ఆర్యవైశ్య సంఘం మాజీ ప్రజా ప్రతినిధులు ఎంపీపీలు, జడ్పిటిసిలు మున్సిపల్ చైర్మన్లు ఎంపీటీసీలు సర్పంచులు వివిధ మండలాల ఆర్యవైశ్య సంఘం కమిటీ సభ్యులు హాజరై తమ అభిప్రాయాలను చెప్పుకోవాలని ఆయన కోరారు .రాబోయే ఎన్నికలలో ఆర్యవైశ్యుల ప్రాతినిధ్యాన్ని పెంచడానికి తమ సలహాలు సూచనలు ఇవ్వాలని కోరారు.

## ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం తెలంగాణ ఆధ్వర్యంలో ఘన సన్మానం

**నల్లగొండ ప్రభాతవార్త జూలై 13 :** నల్గొండ జిల్లా జ్యూడిషల్ ఉద్యోగుల సంఘం అసోసియేషన్ నల్గొండ జిల్లా అధ్యక్షులు గా నూతనంగా రెండవసారి ఎన్నిక కాబడిన మాతంగి వీరబాబు, ప్రధాన కార్యదర్శి శ్రీ లతీఫ్, జ్యూడిషల్ డిపార్ట్మెంట్ సంఘ కార్యవర్గ సభ్యులందరికీ ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్ అధ్యక్షులు కార్యదర్శులకు, సంఘ సభ్యులకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారు కందుల విజయ్ కుమార్ జిల్లా కో కన్వీనర్ వినోద్ చారి, రాష్ట్ర కార్యదర్శి కామల్ల నరేష్, సెంట్రల్ కమిటీ మెంబర్ కొండేటి నరేష్ కుమార్, జిల్లా కన్వీనర్ అల్లంపల్లి కొండన్న, జిల్లా ఉపాధ్యక్షులు కాసర్ల లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- ఎస్సై చల్లా రాజు**

ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):

అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్సై చల్లా రాజు అన్నారు. మండలంలోని అన్ని ప్రథమ చికిత్స నిర్వహకులతో ఆదివారం స్థానిక ఎస్సై చల్లా రాజు సమావేశం ఏర్పాటు చేయగా ఈ సమావేశంలో ఎస్సై చల్లా రాజు పాల్గొని మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ అనుమానస్పందంగా ఉన్న వ్యక్తులు వైద్యం కొరకు వస్తే పోలీసులకు సమాచారం అందించాలని, గుర్తు తెలియని వ్యక్తులకు ఎలాంటి పరిస్థితుల్లో వైద్య చికిత్స చేయవద్దని, అలాగే చికిత్స నిమిత్తం పేద ప్రజల నుండి అధిక ఫీజులు వసూలు చేయవద్దని, ఎవరైనా అపరిచిత వ్యక్తులు వైద్యం కోసం మీ వద్దకు వస్తే స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చాకే వైద్యం చేయాలని, పేదల నుంచి వైద్యం కొరకు అధిక వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బందిలు తదితరులు పాల్గొన్నారు.

# అశ్వారావుపేట వార్త

## మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే జారె

దమ్మపేట, జ్యూలై 13 ప్రభాతవార్త:



అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆదివారం దమ్మపేట మండలంలో పర్యటించారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధిని కాంక్షిస్తూ హైదరాబాద్‌లో నేటి నుండి చేపట్టిన పంచకుండాత్మక చండీ కుబేర పాశుపతయాగ ఆహ్వాన పత్రికను దీప దూప నైవేద్య అర్చక సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జారెకు అందజేశారు. అనంతరం మండలంలో పట్వారిగూడెంలో చుట్టూరి సీతారాముల రేకుల షెడ్డు షార్ట్ సర్క్యూట్‌తో కాలిపోగా ప్రమాదస్థలాన్ని జారె పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం తరపున ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేటలో బోనాల సందడి

అశ్వారావుపేట రూరల్, జ్యూలై 13 ప్రభాతవార్త:



ఆషాడ మాన పర్వదినం పురష్కరించుకొని మండల కేంద్రం అశ్వారావుపేటతో పాటు మండలంలో పలు గ్రామాల్లో ఆదివారం బోనాల సందడి నెలకొంది. అశ్వారావుపేటలో మహిళలు పెద్ద ఎత్తున బోనాలు ఎత్తుకొని పట్టణంలో పలు అమ్మవార్ల ఆలయాలను దర్శించుకొని బోనాలు సమర్పించారు. అమ్మవార్లకు ప్రత్యేక కుంకుమ పూజలు చేశారు. పట్టణంలోని గాంధిబొమ్మ సెంటర్‌లో మహాలక్ష్మి అమ్మవారు భక్తులకు శాఖాంబరి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమివ్వగా పలువురు దర్శించుకొని పూజలు చేశారు. అదే విధంగా మండలంలోని ఆసుపాక గ్రామంలో బోనాల మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిపారు. డబ్బు వాయిద్యాలు, మేళ తాళాలతో బోనాలు ఎత్తుకొని ఊరేగింపు నిర్వహించి అమ్మవారికి సమర్పించారు.



# కోట మైసమ్మ ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

- ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన చైర్మన్ సిబ్బంది
- ఆలయ అభివృద్ధికి సహకరిస్తాం: వైరా ఎమ్మెల్యే





కారేపల్లి జూలై 13 ప్రభాతవార్త :

సింగరేణి మండలం ఉసిరికాయల పల్లి పంచాయతీ పరిధిలో గల కోట మైసమ్మ దేవాలయం నందు శాకంబరీ రూపంలో అమ్మవారి దర్శనం ఇవ్వగా ఆదివారం వైరా శాసనసభ్యులు మాలోత్ రామదాసు నాయక్ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పర్సా ఫౌండ్రీ ట్రస్ట్ చైర్మన్ పర్సా పట్టాభి రామారావు ఆలయ పూజారి కైలాస శర్మ సిబ్బంది పగడాల మోహనకృష్ణ పర్సా లలిత్ సాయికుమార్ లు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలు ఎమ్మెల్యే హాజరయ్యారు. అమ్మవారు వివిధ కూరగాయలతో అలంకరించిన మాలలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. ప్రత్యేకంగా టూరిజం అభివృద్ధి చేసే క్రమంలో ప్రత్యేక నిధులు మంజూరయ్యేలా కృషి చేస్తానని అన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దేవాదాయ శాఖ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా కురవాలని రైతుల సుభిక్షంగా ఉండాలని అధిక దిగుబడి పంటలు సాధించాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్ పగడాల మంజుల ఈసాల ఛాయాదేవి మాజీ ఎంపీపీ భానోత్ దేవల నాయక్ దుగ్గినేని శ్రీనివాసరావు వీర ప్రతాప్ టోనీ ధరావత్ భీముడు గడ్డం వెంకటేశ్వర్లు ధారావత్ బద్రు నాయక్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు




కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# భాగ్యనగర్ తండాలో 45 కుటుంబాలు కాంగ్రెస్లో చేరిక

- ప్రజలందరి ఆమోద పాలనే కాంగ్రెస్ ధ్యేయం
- ఎన్నికల హామీలన్నీ నెరవేరుస్తాం
- ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ఎజెండా
- వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్



కారేపల్లి జూలై 13 ప్రభాతవార్త :

ప్రజలందరి ఆమోద పాలనే కాంగ్రెస్ లక్ష్యమని ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తామని ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ఎజెండాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా పాలన కొనసాగుతుందని వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. సింగరేణి మండలం భాగ్యనగర్ తండా గ్రామంలో బి ఆర్ ఎస్ పార్టీ కి చెందిన 45 కుటుంబాలు ఆదివారం వైరా శాసనసభ్యులు రామదాసు నాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరగా పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు ఏ నమ్మకం తో అయితే కాంగ్రెస్ పార్టీ నీ గెలిపించారో, అదే నమ్మకం తో వారి ఆశలకు అనుగుణంగాఅందరి అభివృద్ధి కోరుకుంటూ ఇందిరమ్మ పాలన కొనసాగిస్తున్నామని చెప్పారు, నేడు గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది అన్నారు. రైతులకు రుణమాఫీ రైతు భరోసా తో పాటు సబ్సిడీపై విత్తనాలు ప్రభుత్వం అందజేసింది అన్నారు. గత పది సంవత్సరాలుగా గ్రామీణ ప్రాంతాల్లో రేషన్ కార్డులు ఇవ్వకపోవడంతో పడిన ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఈనెల 14వ తేదీన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ కార్డుల పంపిణీ ముఖ్యమంత్రి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టిందని అనేక గ్రామాల్లో లబ్ధిదారులు నిర్మాణాలు ప్రారంభించారని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు వస్తాయని పేర్కొన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించడానికి ఎల్లప్పుడూ తన వంతు సహకారం ఉంటుందన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో ఐదు మండలాల్లో వివిధ రకాల అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో పగడాల మంజుల, తలారిచంద్రప్రకాష్, ఇమ్మడి తిరుపతిరావు, ఈశ్వరి నందరాజు బానోత్ రామ్మూర్తి నాయక్, గుగులోత్ భీముడు, బానోత్ హిరలాల్, రాందాస్ నాయక్, భగవాన్ దాస్, గాంధీ, బాబా, బాబు తదితరులు పాల్గొన్నారు.



# ముచ్చర్ల వసతి గృహం సేవలను సద్వినియోగం చేసుకోవాలి

- ఖాళీగా ఉన్న 40 సీట్లు భర్తీ కొరకు అర్హులైన విద్యార్థుల నుండి దరఖాస్తుల ఆహ్వానం
- విద్యార్థుల చదువుపై తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి సారించాలి
- వసతి గృహ సంక్షేమ అధికారి జే.వేణు




కామేపల్లి, జూలై 13 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం ముచ్చర్ల ప్రభుత్వ షెడ్యూల్ కులముల బాలుర వసతిగృహంలో విద్యార్థుల తల్లిదండ్రులతో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసు కొని విద్యారంగంలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఈ విద్యా సంవత్సరం లో విద్యార్థులందరికీ సరిపడా నోట్ పుస్తకాలు, బెడ్ షీట్స్, షూస్, క్రీడా వినోదం కోసం స్పోర్ట్స్ మెటీరియల్ కూడా ఇవ్వడం జరిగిందని తెలి పారు. సదుపాయాలను వినియోగించుకొని అభివృద్ధి చెందాలని కోరారు. వసతి గృహంలో ఖాళీగా ఉన్న 40 సీట్ల కొరకు అర్హులైన బాలురు నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపా రు. పూర్తి వివరాల కొరకు జే.వేణు సంక్షేమ అధికారి ముచ్చర్ల 9492309964ను సంప్రదించాలని కోరారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన మేకల మల్లిబాబు యాదవ్

కామేపల్లి, జూలై 13 ప్రభాతవార్త:





కామేపల్లి మండలం గరిడేపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ధరావత్ రాంజీ మాతృమూర్తి ధరావత్ గమ్లి, రేపల్లెవాడ గ్రామానికి చెందిన బానోత్ వీరన్న తండ్రి బానోత్ తావుర్య ఇటీవల అనారోగ్య కారణాలతో మరణించారు. మాజీ జెడ్పిటిసి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ మరణించిన వారి చిత్రపటాల కు ఆదివారం పూలమాలవేసి నివాళులర్పించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారికుమారులు భానోత్ వీరన్న, భానోత్ బద్రు, బానోత్ బాలాజీ కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. గ్రామాలలోని కొంతమంది అడిగిన ప్రశ్నలకు సమాధానంగా కాంగ్రెస్ పార్టీ అంటే జీవనది లాంటిదని స్వాతంత్రం రాకముందు నుండి ఉన్న పార్టీ అని, మధ్యలో వచ్చిన పార్టీలు ఎలాంటి అభివృద్ధి చేయలేవ ని, కాంగ్రెస్ పార్టీ మాత్రమే బడుగు బలహీన వర్గాల వారితో పాటు ఇతర వర్గాలకు సైతం శాశ్వతంగా గుర్తుండిపో యే పథకాలను అమలు చేస్తుందని దానిలో భాగంగా ఉచిత విద్యుత్తు, 108, ఫీజు రియంబర్స్మెంట్, రూపాయికి కిలో బియ్యం పథకం, అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు గతంలో కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమే ఇచ్చిందని, రాష్ట్రం లో సోమవారం నుండి సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రేషన్ కార్డుల పంపిణీ జరుగు తుందని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు ఆర్డినెన్స్ తీసుకొచ్చిందని, మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ప్రతి పథకం అమలవుతుంటే చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు ఏం చేయాలో తోచక అనవసర అబాండాలు వేస్తుందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కాంగ్రెస్ పార్టీ గెలుపు నకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ పతే మహమ్మద్, అంబటిపూడి సత్యం, గుగులోతు రవి, భూక్య నాగేంద్రబాబు, బొమ్మగాని ఉపేందర్, మేకల మల్లికార్జున్, ఉబ్బని నాగార్జున, బోద రాజేష్, గుగులోత్ గోపి బట్టు నాను, బట్టు ఎన్టీఆర్, బట్టు రాము తదితరులు పాల్గొన్నారు.

# గుంపెళ్ళగూడెంలో ఘనంగా బోనాలు

కారేపల్లి జూలై 13 ప్రభాతవార్త :




సింగరేణి మండల పరిధిలోని గుంపెళ్ళగూడెం లో ఆదివారం ముత్యాలమ్మ బోనాలు అమ్మవారికి ఘనంగా సమర్పించారు. మహిళలు కొత్త మట్టి కుండలలో "బోనం" పాలు మరియు బెల్లం తో వండిన బియ్యం) అనే ప్రత్యేక వంటకాన్ని తయారు చేసి, వాటిని వేప ఆకులు, పసుపు మరియు సింధూరంతో అలంకరించి, దేవతకు నైవేద్యం పెట్టారు. ఉత్సాహభరితమైన ఊరేగింపులు, సాంప్రదాయ నృత్యాలు, డీజే పాటలతో దేవతకు ఆహారం, గాజులు మరియు చీరలను నైవేద్యంగా అందజేశారు. బోనాలు ప్రజలను ఒకచోట చేర్చి, సామాజిక సామరస్యాన్ని, వ్యవసాయం యొక్క ప్రాముఖ్యతను ప్రతిబింబిస్తుందని గ్రామ పెద్దలు చెబుతున్నారు.

## పైడివారి అన్నప్రాసన వేడుకల్లో మంత్రి తుమ్మల, మాజీ ఎమ్మెల్యేలు

*సత్తుపల్లి జూలై 13 ప్రభాతవార్త :*

సత్తుపల్లి మండలం, గంగారాం గ్రామం వాసు గార్డెన్ లోఅశ్వారావుపేట నియోజకవర్గం సీనియర్ నాయకులు దమ్మపేట మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు మనవడు అన్నప్రాసన వేడుక కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ అన్నప్రాసన వేడుకలకు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సహకార చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు ,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్,అశ్వరావుపేట మాజీ ఎమ్మెల్యేలు మెచ్చ నాగేశ్వరరావు, తాటి వెంకటేశ్వరరావు లు ఆదివారం వాసు గార్డెన్లో జరిగిన ఈ కార్యక్రమం వేడుకలకు హాజరై చిన్నారి బాబును ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి, అశ్వరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ లు చైర్మన్ దోమ ఆనంద్ బాబు, వాసం రాణి శ్రీనివాస్, సత్తుపల్లి మండలం



కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివ వేణు, దమ్మపేట మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు, దొడ్డకుల రాజేశ్వరరావు, కొయ్యల అచ్యుతరావు,సత్తుపల్లి మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అశ్వారావుపేట, గంగారాం కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## వర్షం కోసం క్రైస్తవుల ప్రత్యేక ప్రార్ధనలు ప్రారంభం

*కల్లూరు, జులై 13, ప్రభాతవార్త:*

కల్లూరు మండల పరిధిలోని పెద్ద కోరుకొండి పునీత జోజప్ప దేవాలయ విచారణ పరిధిలో వర్షం కోసం క్రైస్తవులు ప్రార్ధనలు ప్రారంభించారు. ఈ సందర్భంగా మత గురువులు వినయ్ కుమార్ రెడ్డి, అంతోని లు బోధిస్తూ తప్పులేని క్రమంతో సమస్తమును నడిపించెడు ఓ సర్వేశ్వ రా మేము జీవనము చేయుటకును, బ్రతుకుటకును, ఉండుటకును కారణమైన కర్త, మాకు చాలినంత వాన తగిన సమయంలో, తగిన కాలంలో కురియాలని పైరు పంటలు పెరగాలని, నవధాన్యములు అధికముగా ఫలించాలని, కృప చేయ నవదరించాలని కోరుతూ ప్రత్యేక పూజ కార్యక్రమాలు విచారణ




పరిధిలోని ఎర్ర బోయినపల్లి, చెన్నూరు, పెద్ద కోరుకొండి, చిన్న కోరుకొండి ,టి. వెంకటాపురం తదితర గ్రామాలలో ఉన్న చర్చిలలో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. వర్షాభావ పరిస్థితులలో దేవుడు దీవెనలు మెండుగా దీవెనలు కురియాలని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు, యువతీ యువకులు,దళ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడ లయన్స్ క్లబ్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దాలి..

**- తల్లాడ లయన్స్ క్లబ్ అధ్యక్షులుగా కోడూరు నాగేశ్వరావు ప్రమాణస్వీకారం..**

*తల్లాడ, జూలై 13, ప్రభాతవార్త:*



తల్లాడ లయన్స్ క్లబ్‌ను జిల్లాలోనే ఆదర్శంగా తీర్చిదిద్దడం కోసం నూతన అధ్యక్షులు కోడూరు నాగేశ్వరావు కృషి చేయాలని లయన్స్ క్లబ్ ఆఫ్ ఇన్సులేషన్ చైర్మన్ యామాల మాధవ రెడ్డి కోరారు. ఆదివారం స్థానిక లయన్స్ క్లబ్ నూతన కమిటీ సమావేశం డాక్టర్ కాప మురళీకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ కు ఎంతో విశిష్టత ఉందని, సేవా కార్యక్రమాలకు లయన్స్ ఆదర్శంగా ఉందని, ప్రతి ఒక్కరు లైన్స్ క్లబ్ లో చేరి ప్రజలకు సేవలు అందించడం ద్వారా సంతృప్తి



కలుగుతుందని గుర్తు చేశారు. అలాగే నూతన చైర్మన్ సెక్రటరీ కోశాధికారి కోడూరు నాగేశ్వరావు కనకదుర్గ ప్రసాద్ సర్వేశ్వరరావు ప్రత్యేక చొరవతో చూసుకొని క్లబ్ యొక్క విశిష్టతను పెంచి పలువురుకు ఆదర్శంగా నిలవాలని కోరారు.

**- లయన్స్ క్లబ్ ప్రతిష్ట పెంచుతా..**

**- నూతన చైర్మన్ కోడూరు నాగేశ్వరావు**

తల్లాడ లయన్స్ క్లబ్ ప్రతిష్టను పెంచుతానని నూతన లైన్స్ క్లబ్ చైర్మన్ కోడూరు నాగేశ్వరావు అన్నారు. ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఏ లక్ష్యం కోసం అయితే తనను తోటి సభ్యులు చైర్మన్గా ఎంపిక చేశారో .. ఆ లక్ష్యం నెరవేయడం కోసం సహచర సభ్యులతో కలిసి పనిచేయడంతోపాటు ఆదర్శంగా నిలుపుతానని తెలిపారు. అనంతరం నిరుపేద మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు లగడపాటి ప్రభాకర్, దారా శ్రీనివాసరావు, మిట్టపల్లి నరసింహారావు, బెల్లంకొండ ఆంజనేయులు, దాళం శెట్టి శ్రీనివాసరావు, కేతేపల్లి భాస్కరరావు, రాజశేఖర్ రెడ్డి, గుంటుపల్లి వెంకటయ్య, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తాళ్లగూడెంలో వైభవంగా బోనాల ఉత్సవం

**- సాంప్రదాయబద్ధంగా ప్రత్యేక పూజలు**

*కామేపల్లి, జూలై 13 ప్రభాతవార్త :*

కామేపల్లి మండలం తాళ్లగూడెంలో బోనాల ఉత్స వాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహిళలు, భక్తు లు, గ్రామస్తులు ఆషాడ మాసం ను పురస్కరించుకొని అమ్మవారికి బోనాలను సమర్పించారు. శ్రీ గోపయ్య సమేత శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి దేవాలయం లో సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీక్ష స్వాములు బోనాలను అమ్మవారికి సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఘనంగా నిర్వహించిన ఈ బోనాల పండుగలో పుచ్చకాయల కోటయ్య, పుచ్చకాయల వెంకటకృష్ణ, వంకాయలపాటి ప్రసాద్, కంప సాటి కృష్ణ, పెరుగు అచ్చయ్య, పుచ్చకాయల ఉదయ్, కొమ్ము రామారావు, పిప్పళ్ళ శ్రీను, ముత్యం రామకృష్ణ, సపవట్ పవన్ తదితరులు పాల్గొన్నారు.





# సత్తుపల్లి వార్త

## సత్తుపల్లి మండల సిపిఐ కార్యదర్శిగా యోబు...

*సత్తుపల్లి జూలై 13 ప్రభాతవార్త :*



భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సత్తుపల్లి మండల కార్యదర్శిగా తడికిమల్ల యోబు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ ఆదివారం పత్రికలకు తెలిపారు. సిపిఐ సత్తుపల్లి మండల మహాసభ గంగారంలో శనివారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందని ఈ కమిటీలు లో15 మంది కౌన్సిల్ సభ్యులతో 9 మంది కార్యవర్గ సభ్యులను మహాసభలో ఎన్నుకోవడం జరిగిందని దండు తెలిపారు. ఈమహాసభలో జిల్లా కార్యవర్గ సభ్యులు సింగ్ నరసింహారావు ఏపూరి లతా దేవి తాటి వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు న్యాయం చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం

**- ఖమ్మం జిల్లా కల్లూరు మండల కిసాన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం బ్రహ్మారెడ్డి**



*కల్లూరు, జులై 13, ప్రభాతవార్త:*

బీసీలకు న్యాయం చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఖమ్మం జిల్లా కల్లూరు మండల కిసాన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శీలం బ్రహ్మారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంతోనే బీసీలకు న్యాయం జరుగుతుందన్నారు. గతంలోనా, ఇప్పుడు, ఎప్పుడు కూడా బీసీలకు న్యాయం చేసే దమ్మున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని స్పష్టం చేశారు. పీసీసీ అధ్యక్షుడిగా, పదవులను ఇవ్వడంలోనైనా, సంక్షేమం విషయంలోనైనా బీసీలకు న్యాయం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం దేశానికే ఆదర్శం అని కొనియాడారు. బీసీ కులాలు రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు తెలియజేయాలని కోరారు. సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి కి, తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గానికి శాసనసభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## కూలిన వసతి గృహ గోడ

*కల్లూరు, జులై 13, ప్రభాతవార్త:*



కల్లూరు లోని ఎన్ఎస్పి ఆవరణలో ఉన్న గిరిజన బాలికల వసతి గృహం ఆవరణ చుట్టూ ఉన్న ప్రహరీ గత కొన్ని నెలల క్రితం కూలిపోవడంతో గోడను నిర్మించాలని నిర్మాణం విస్మరణతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు తెలుపుతున్నారు. భారీ వర్షాలకు గత సంవత్సరం కూలిపోయిందని దీంతో ఆ ప్రాంతంలో గోడ ఏర్పాటు చేయకపోగా ముళ్ళకంప తో కూడిన ఆ ప్రాంతంలో ఏర్పాటు చేశారు. కొంతమంది విద్యార్థులు వ్యక్తులు తరచూ సంచారం చేస్తుంటారని ప్రహరీ నిర్మించి పూర్తి రక్షణ కల్పించాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు. ఈ విషయమై వసతి గృహ సంక్షేమ అధికారిని వివరణ కోరగా దీనిపై జిల్లా అధికారులకు ప్రతిపాదనలు పంపామని నిధులు మంజూరు కాగానే నిర్మాణాలు చేపడతామని విజయనిర్మల తెలిపారు. ఈ గృహంలో ఉమ్మడి జిల్లాలకు చెందిన బాలికలు 110 మంది విద్యా బోధన చేస్తుంటారని పేద నిరుపేదలకు చెందిన విద్యార్థులు ఈ ఆశ్రమ వసతి గృహంలో చదువుకుంటారని సంక్షేమ అధికారిని తెలిపారు.

## నెల నెల ఉచిత వైద్య శిబిరం విజయవంతం

**- 122 మంది రోగులకు ఉచిత వైద్య సేవలు**

నేలకొండపల్లి, జూలై 13 ప్రభాతవార్త :





సిపియం నాయకుడు, అమరజీవి నూతక్కి గంగాధరరావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక సిపియం పార్టీ కార్యాలయం (రావెళ్ళ భవన్ ) నందు ఆదివారం జరిగిన 31వ నెల నెలా వైద్య శిబిరం సంపూర్ణంగా విజయవంతమైంది. ఈ వైద్య శిబిరంలోదాదాపు 122 మంది రోగులకు డాక్టర్లు వైద్య సేవలు అందించారు. వైద్య శిబిరంలో బిపి, షుగర్ తో పాటు ఇతర సాధారణ జబ్బులకు డాక్టర్లు పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించారు. శరత్ మాక్సి విజన్ ఖమ్మం వారిచే రోగులకు కంటి పరీక్షలు నిర్వహించారు. బీపీ షుగర్ వ్యాధుల రోగులకు నెలకు సరిపడా మందులను కేవలం రూ.100 లకే అందించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ ఫౌండేషన్ కార్యదర్శి కేవి రామిరెడ్డి మాట్లాడుతూ వైద్య శిబిరానికి ప్రతి నెల ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందన్నారు. సిపియం ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై పోరాటాలకే పరిమితం కాకుండా సేవా కార్యక్రమాలను కూడా మరింత విస్తృతంగా చేపట్టాలనే లక్ష్యంతో ప్రతి నెల వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. వైద్య సేవలు అందించిన డాక్టర్ యలమద్ది వినూష ఎండి, డిఎం, న్యూరాలజీ (న్యూరో ఫిజీషియన్), డాక్టర్ కొల్లి అనుదీప్ ఎంబిబిఎస్, ఎండి (జనరల్ మెడిసిన్) లతో పాటు సహకరించిన వాలంటీర్లకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రోగులకు బిపి చెక్ చేసి మాత్రలు వేసుకునే విధానంలో సేవలందించిన గ్రామీణ వైద్యులు బండారుపల్లి నాగేశ్వరరావు, బండి పుష్పలత, స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ల్యాబ్ టెక్నీషియన్ ఈగ అనిల్ కుమార్, వసుంధర ఒకేషనల్ విద్యార్థులకు, ఎన్టీఆర్ ఫౌండేషన్ తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ ఫౌండేషన్ సభ్యులు మందడపు శ్రీనివాసరావు, షేక్. జమాల్ పాషా, కట్టెకోల వెంకటేశ్వర్లు, దండా సూర్యనారాయణ, ఏలూరి కోదండరామారావు, షేక్ అబ్దుల్, సామాల మల్లికార్జున్ రావు, ధీరావత్ నాగేశ్వరరావు, కొత్త శేఖర్, వల్లంచెట్ల భాస్కరరావు, షేక్ రహీం తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన కందాళ

నేలకొండపల్లి, జూలై 13 ప్రభాతవార్త :





ఇటీవల గువ్వలగూడెం, ఆరెగూడెం, నేలకొండపల్లి గ్రామాలలో వివిధ కారణాలతో మృతి చెందిన పలు మృతులకు సంబంధించిన కుటుంబాలను ఆదివారం పాలేరు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కందా ళ ఉపేందర్ రెడ్డి పరామర్శించారు. ఇటీవల మృతి చెందిన గువ్వలగూడెం గ్రామ మాజీ సర్పంచ్ తుళ్లూరి భారతి, ఆరెగూడెం గ్రామానికి చెందిన స్వాతంత్ర సమరయోధురాలు కొమ్మినేని లక్ష్మీబాయమ్మ, నేలకొండపల్లి గ్రామం చెందిన మాజీ వార్డ్ మెంబర్ గోళ్ళమూడి కనకదుర్గమ్మ మృతి చెందారు ఈ మృతి సమాచారం తెలుసుకున్న వెంటనే పాలేరు నియోజకవర్గం మాజీ శాసనసభ్యుడు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కందాళ ఉపేందర్ రెడ్డి మృతుల ఇళ్ళకు వెళ్ళి మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. తొలుత మృతుల చిత్రపటాలకు ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మృతుల కుటుంబాలకు ఆయన తన ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలిపారు. అలాగే, ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న నేలకొండపల్లి బిఆర్ఎస్ నాయకుడు పగిడికత్తుల రాంబాబును ఆయన పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, కార్యదర్శి వెన్నబోయిన శీను, పైనంపల్లి, నేలకొండపల్లి పిఏసిఎస్ ల అధ్యక్షులు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, కోటి సైదారెడ్డి, మండల బిఆర్ఎస్ నాయకులు షేక్.హుస్సేన్, నంబూరు సత్యనారాయణ, కమదన ప్రవీణ్ , శాఖమూరి సతీష్ ,సామేలు, లింగం యలమంద, దాసరి ఉదయ్, మాదాసు ఆదాం తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిక అని చెప్పడం వారి అజ్ఞానానికి నిదర్శనం

**- చిత్తశుద్ధి వుంటే పార్టీ మారిన వారి పేర్లు బయట పెట్టాలి.!**

**- బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు రంగాపురం బాలకృష్ణ**

తిరుమలాయపాలెం, జూలై 13(ప్రభాతవార్త) :



రాజారం గ్రామంలో శనివారం బి.ఆర్.ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో పలువురు చేరిక అనే వార్త మాకు విస్మయాన్ని కలిగించిందని బి.ఆర్.ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు రంగాపురం.బాలకృష్ణ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. మా గ్రామంలో చేరింది గతంలో మా పార్టీలో పనిచేసిన బహిష్కృత నేత సామ శ్రీనివాసరెడ్డి అని, అతను పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నాడని పార్టీ నుంచి మండల పార్టీ అధ్యక్షులు భాషబోయిన వీరన్న గత మూడు నెలల క్రితం పార్టీనుండి బహిష్కరించడం జరిగిందని తెలియజేశారు, అనంతరం మళ్లీ పార్టీలోకి రావడానికి శతవిధాల ప్రయత్నించినా అతని ప్రవర్తన నచ్చక తిరిగి పార్టీలోకి తీసుకుకపోవడంతో, గత్యంతరం లేక కాంగ్రెస్ పార్టీలో చేరారని, కనుక బిఆర్ఎస్ పార్టీకి అతనికి ఏమిటి సంబంధం అని బాలకృష్ణ ప్రశ్నించారు. అలాగే పది మంది మా పార్టీకి చెందిన కార్యకర్తలు ఎవరు కాంగ్రెస్ పార్టీలో చేరలేదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు కండవకప్పుకొని ఇతర పార్టీల నుండి వచ్చారని చెప్పడం వారి అజ్ఞానానికి నిదర్శనమన్నారు. వారికి నిజంగా చిత్తశుద్ధి వుంటే బిఆర్ఎస్ పార్టీ నుండి చేరిన వారి పేర్లు బయట పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. రాజారాం గ్రామంలో భారత రాష్ట్ర సమితి పార్టీ బలంగా ఉందని, రానున్న రోజుల్లో పార్టీలో చేరికలు వుంటాయని, కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులు విజయం సాధిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు.

## రేగాను పరామర్శించిన మాజీ ఎంపీపీ

లక్ష్మీదేవిపల్లి, జూలై 13 – ప్రభాతవార్త:

బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, పినపాక నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు తల్లి నర్సమ్మ ఇటీవల మరణించారు. ఆదివారం కరకగూడెంలోని రేగా నివాసానికి లక్ష్మీదేవిపల్లి మాజీ ఎంపీపీ భూక్యా సోనా వెళ్లి నర్సమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రేగా కాంతారావుతో పాటు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు.






## బాణోత్. కుమార్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కందాళ

తిరుమలాయపాలెం, జూలై 13(ప్రభాతవార్త):



ఖమ్మం జిల్లా తిరుమలయపాలెం మండలం చంద్రు తండా గ్రామానికి చెందిన బాణోత్. కుమార్ (24) ఆదివారం ఉదయం ఖమ్మం నుండి తన స్వగ్రామం చంద్రుతండాకు ద్విచక్ర వాహనంపై వస్తుండగా వరంగల్ నుండి ఖమ్మం వైపు వెళ్తున్న లారీ చింతపల్లి స్టేజి సమీపాన ఎదురుగా వచ్చి ఢీకొట్టడంతో కుమార్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఇట్టి విషయం తెలుసుకున్న బి.ఆర్.ఎస్ పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి, కుమార్ నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. తక్షణ ఖర్చుల నిమిత్తం రూ.10000/ ఆర్థిక సహాయాన్ని అందించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు భాషబోయిన.వీరన్న, ఉపాధ్యక్షులు బాణోత్.రవి(ఆర్మీ రవి) మాజీ సర్పంచ్ మంచ నాయక్, కీసర సంకీర్తరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రాజరాజేశ్వరి నూతన పురుగు మందులు, ఎరువుల దుకాణం ప్రారంభం..!

**- రైతులకు నాణ్యమైన విత్తనాలు పురుగు మందులు అందించేందుకు కృషి చేస్తా : యజమాని భూక్య నరేష్**

తిరుమలాయపాలెం, జూలై 13 (ప్రభాతవార్త):



రైతులకు నాణ్యమైన విత్తనాలతో పాటు పురుగు మందులు, ఎరువులను అందించేందుకు నూతనంగా శ్రీ రాజరాజేశ్వరి పురుగు మందుల దుకాణాన్ని ప్రారంభించామని యజమాని భూక్య. నరేష్ తెలిపారు. మండల పరిధిలోని బచ్చోడు గ్రామంలో ఖమ్మం, కాకరవాయి ప్రధాన రహదారి వెంబడి శ్రీ రాజరాజేశ్వరి ఫెర్టిలైజర్, పెస్టిసైడ్స్ మరియు సీడ్స్ షాపును ప్రారంభించినందుకు చాలా సంతోషంగా ఉందని, మారుమూల ప్రాంత రైతులకు ప్రభుత్వం ఆమోదించిన నాణ్యమైన పురుగుమందులను, ఎరువులను, విత్తనాలను అందించేందుకు కృషి చేస్తానని, అగ్రికల్చర్ వ్యవస్థలో సుమారు పది సంవత్సరాల అనుభవం కలిగి ఉన్నానని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మిరప, ప్రత్తి, వరి పొలంలో కూరగాయల్లో మెలకువలతో పాటు ఏ సమయంలో ఏ మందులు వాడితే సరైన దిగుబడి వస్తుందని తెలియజేస్తామని ఆయన తెలిపారు. ఈ ప్రాంత రైతులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వేములపల్లి రామయ్య, అనవర్తి కొండలు, రమణబోన బుచాలు, భుక్య శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో బీసీల రాజకీయ శకం ప్రారంభమైంది

-వచ్చేది బీసీల రాజ్యమే, ఇది ఇక ఎవరి ఆపలేరు
-బీసీ రిజర్వేషన్లపై దీర్ఘకాలికంగా పోరాటం చేస్తాం
-పార్టీలకతంగా బీసీలు ఏకం కావాల్సిందే
-బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :** మెజార్టీగా ఉన్న బీసీలను అన్ని రాజకీయ పార్టీలు కరివేపాకు లాగా వాడుకుని, తరతరాలుగా బీసీలను రాజకీయంగా దగా చేస్తున్నారని, ఇక ఇది ఎంతో కాలం సాగదని బీసీలలో రోజురోజుకు రాష్ట్రవ్యాప్తంగా బీసీ వాదం బలపడిందని ఇక బీసీలంతా ఒక్కటై రాజకీయంగా యుద్ధం మొదలు పెట్టడటంతో తెలంగాణ రాష్ట్రంలో బీసీల రాజకీయ శకం ప్రారంభమైందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. భద్రాచలం పట్టణంలోని శుభం గార్డెన్‌లో ఆదివారం జరిగిన బీసీల శంఖారావం సభకు ముఖ్యఅతిథిగా పాల్గొనగా, స్థానిక శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకటరావు విశిష్ట అతిధులుగా హాజరయ్యారు. ఈ సభకు బీసీ ఐక్యవేదిక భద్రాచలం డివిజన్ అధ్యక్షులు బొలిశెట్టి రంగారావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ .. రాష్ట్రం రాకముందు రాష్ట్రం వచ్చిన తర్వాతే బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం జనాభా దామశ ప్రకారం దక్కడం లేదని, 60 మంది ఎమ్మెల్యేలు ఉండాల్సిన చోట నేడు 18 కూడా లేకపోవడం, అందులో ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి ఒక్క బీసీ శాసనసభ్యులు, ఒక్క బీసీ పార్లమెంట్ సభ్యులు, ఒక్క బీసీ మంత్రులు లేకపోవడం చాలా సిగ్గుచేటు అన్నారు. బీసీలకు విద్యా ఉద్యోగ ఆర్థిక రాజకీయ రంగాల్లో జనాభా దామాషా ప్రకారం వాటా దక్కే వరకు గల్లి నుంచి ఢిల్లీ వరకు రాజకీయ



ఉద్యమాన్ని ఉదృతం చేస్తామన్నారు, రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల 42 శాతం రిజర్వేషన్లు పెంచడాని స్వాగతిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ 42 శాతం పెంచితే కొన్ని రాజకీయ పా ర్టీలు కడుపుమంటతో వ్యతిరేకిస్తూ న్యాయస్థానాలను వేదికలుగా చేసుకుని బీసీల నోటికాడు ముద్దను గుంజేసుకోవాలని చూస్తున్నారని దీనిని ఎట్టి పరిస్థితుల్లో సహించబోమన్నారు. స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు 42 అమలు జరిగే వరకు తమ పోరాటం ఉంటుందని, బీసీ రిజర్వేషన్లకు ఎవడు అడ్డు వచ్చినా ఇక తొక్కుకుంటూ పోవడం కాయమని అని ఆయనే హెచ్చరించారు. బీసీలు రాజకీయ పార్టీలకు అతీతంగా సంఘటితమై ఓటు బ్యాంకుగా ఏర్పడి ఓటు మనదే సీటు మనదే అనే నినాదంతో, మేమెంతో మాకంతనే హక్కుతో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో 60 మంది బిసి ఎమ్మెల్యేలను, 9 మంది పార్లమెంట్ సభ్యులను గెలిపించుకొని బీసీల సత్తా చాటాలని ఆయన పిలుపునిచ్చారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో అన్ని పార్టీల్లో ఉన్న బీసీలు జనరల్ స్థానాలలో కూడా పోటీ చేయాలని, జనరల్ స్థానంలో పోటీ చేసిన బీసీ అభ్యర్థులను గెలిపించే బాధ్యత బీసీ సంఘాలు తీసుకుంటాయని ఆయన తెలిపారు. భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ వెంకట్రావు మాట్లాడుతూ... బీసీలకు తాను అండగా ఉంటానని, రాజకీయ ఎదుగుదలకు సహకరిస్తానని ఇదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచడం అన్నారు. బీసీ రిజర్వేషన్లు పెంపులో తాను భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉందని, ఏజెన్సీ ప్రాంతాలలో బీసీలకు ఎలాంటి అన్యాయం జరగకుండా మంత్రులు అధికారులతో మాట్లాడి న్యాయం చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, విద్యార్థి సంఘం అధ్యక్షుడు తటికొండ విక్రమ్ గౌడ్, కనకల శ్యాం కురుమ, భద్రాది కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు అంకినీడు ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ బుర్ర సోమేశ్వర్ గౌడ్, కుడికేలా సమ్మయ్య, కార్యనిర్వాక అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, మహిళా అధ్యక్షురాలు మీనాక్షి, బీసీ ఐక్య వేదిక ప్రధాన కార్యదర్శి బండారు నాగేశ్వరరావు, తంబళ్ల వెంకటేశ్వరరావు, తాళ్ల రవికుమార్, శాంతారావు, మల్లు బాబు యాదవ్, ఆలేటి నాగేశ్వర చారి, జీ.వెంకటేశ్వర్లు, సరిత గౌడ్ పద్మప్రియ, రాధ, దేవకి, నాగమణితో పాటు వందలాది మంది బీసీ సంఘాల శ్రేణులు పాల్గొన్నారు.



## భార్యను హత్య చేసిన భర్త..

**కొణిజర్ల జూలై 13 ప్రభాత వార్త:** భార్యను హత్య చేసిన ఘటన కొనిజర్ల మండలంలో ఆదివారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీస్ వారు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కామేపల్లి మండలానికి చెందిన భూక్య మదన్, అదే మండలానికి చెందిన హస్లీ అనే మహిళతో అక్రమ సంబంధం పెట్టుకొని, ఆమెని తీసుకొని వచ్చి కొణిజర్ల మండలం విక్రమ్ నగర్ లో గత కొన్నేళ్లుగా కాపురం పెట్టాడు. హస్లీకి అప్పటికే ఇద్దరు ఆడపిల్లలు ఉండగా ఆపరేషన్ చేయించుకుందని పిల్లలు పుట్టరని తెలియడంతో మదన్ విక్రమ్ నగర్ కు చెందిన మరో యువతని వివాహం చేసుకున్నాడు. అప్పటినుండి హస్లీ కు మదన్ రెండో భార్యకు తరచూ గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో ఎలాగైనా హస్లీ పీడ వదిలించుకోవాలనుకున్న మదన్,తన మిత్రులు కొణిజర్లకు చెందిన చల్లా నాగేశ్వరరావు, బస్వాపురం కు చెందిన తమ్మిశెట్టి నరసింహారావుల, సహకారం తీసుకొని చేతబడి చేయించి రెండో భార్యని చంపిద్దాం,అని హస్లీకి మాయమాటలు చెప్పి ఆమెను తీసుకొని సూర్యాపేట జిల్లా కోదాడ మండలం చింతలపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని కిష్టారం అడవుల్లోకి తీసుకెళ్లారు అక్కడ ఏదో పసరు అని చెప్పి గుర్తుతెలియని విషం ఆమె గొంతులో పోసి ముగ్గురు కలిసి గొంతు నులిమి హత్య చేశారు అనంతరం గుట్టు చప్పుడు కాకుండా ఎవరికి వారే తమ తమ ఇండ్లకు వెళ్లారు. ఈనెల 11న మహిళ అదృశ్యం అని కొణిజర్ల పోలీస్ స్టేషన్లో కేసు నమోదు కాగా మృతురాలి కూతుళ్లు మదన్ పైనే అనుమానం వ్యక్తం చేయడంతో,మదన్ ను ఇంటరాగేషన్ చేయగా,తానే హత్య చేయించానని ఒప్పుకుని, సంఘటన స్థలానికి తీసుకువెళ్లి మృతదేహాన్ని చూపించాడు .స్థానిక ఎస్సై గుగులోత్ సూరజ్ నేతృత్వంలో పోలీస్ సిబ్బంది, స్థానిక వైద్యాధికారితో సంఘటన స్థలంలోనే మృతదేహానికి పోస్టుమార్టం చేయించి, మృతదేహాన్ని మృతురాలి బంధువులకు అప్పగించారు. నిందితుడు మదన్ ను అదుపులోకి తీసుకున్నామని, మిగిలిన ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నట్లు ఎస్ఐ తెలిపగా,ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.



## డీఆర్‌సీసీ సెగ్రెగేషన్ షెడ్ లీజుకై ధరఖాస్తుల ఆహ్వానం

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :** భద్రాచలం పట్టణంలోని మనుబోతుల చెరువులో గల సెగ్రెగేషన్ షెడ్ లీజుకై ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు భద్రాచలం గ్రామపంచాయతీ కార్యనిర్వహణ అధికారి శ్రీనివాసరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. కావున ఆసక్తి గల ఎస్టీ సభ్యులు ఈ నెల 17వ తేదీన ఉదయం 10.30 గంటల సమయంలో జరిగే బహిరంగ వేలంలో పాల్గొనాలని కోరారు.

# ఎల్ జి కంపెనీ ఉత్పత్తులు వాడుతున్నారా..

- జాగ్రత్త రిపేర్లు వస్తే అంతే సంగతులు
- నిర్లక్ష్యంగా సమాధానం చెప్తున్నా సిబ్బంది

**కొత్తగూడెం టౌన్, జూలై 13 – ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో అనేక షోరూంలో ఎల్ జి ఎలక్ట్రానిక్ ఉత్పత్తులు ప్రజలకు అందుబాటులో ఉన్నాయి. ఎలక్ట్రానిక్ వస్తువులు విక్రయించే విక్రయదారులు వారి లాభం చూసుకుంటున్నారు తప్ప వస్తువులు కొన్న వినియోగదారులకు సమస్య వస్తే పట్టించుకునే నాధుడు కరువేయడని తెలుస్తుంది. ఎలక్ట్రానిక్ వస్తువులు కొన్న వినియోగదారుడు వాటికి ఏదైనా సమస్య వస్తే ఎక్కడికి పోవాలో ఎవరిని సంప్రదించాలో అర్థం కాక సతమతమవుతున్నారు. గతంలో ఎల్ జి షోరూం కొత్తగూడెం పట్టణాన్ని ఆనుకొని ఉన్నప్పుడు సమస్య ఎదుర్కొంటున్న వినియోగదారుడు షోరూమ్ ని సంప్రదించేవాడు కానీ ఇప్పుడు షోరూం ఎత్తివేయడంతో ప్రజలు ఎవరిని సంప్రదించాలో అర్థం కావట్లేదు. గత నెల 30 తారీఖున కురిసిన భారీ వర్షాలకు విద్యుత్ అప్ అండ్ డౌన్ కారణంగా పట్టణ కేంద్రంలో విద్యుత్ ఉపకరణాలు కాలిపోయిన ఘటన చోటుచేసుకుంది. ఓ వ్యక్తి తన ఇంట్లో రిఫ్రిజిరేటర్ పనిచేయట్లేదని ఎల్ జి కంపెనీ కి చెందిన కాల్ సెంటర్ ను సంప్రదించగా తమ సర్వీస్ ఎగ్జిక్యూటివ్ ని పంపిస్తామని తెలిపారు. సర్వీస్ కోసం ఇంటికి వచ్చిన ఎగ్జిక్యూటివ్ రిఫ్రిజిరేటర్ ని పరీక్షించి మెయిన్ బోర్డ్ కాలిపోయిందని దాన్ని మార్చేందుకు సుమారు ఆరువేల పైచిలుకు అవుతుందని యజమానికి తెలియజేశాడు. కొత్త బోర్డు తెప్పియాలంటే అడ్వాన్స్ రూపంలో రెండు వెలు చెల్లించమని కోరగా ఫోన్ పే ద్వారా చెల్లించానని వినియోగదారుడు తెలిపారు. సదరు వ్యక్తిని ఎన్ని రోజులు పడుతుందని అడగగా మూడు నుంచి ఐదు రోజుల లోపలే మీ సమస్య పరిష్కారం అవుతుందని వివరించాడు. నేటికీ పదకొండు రోజులైనా తన రిఫ్రిజిరేటర్ రిపేర్ అవ్వకపోవడంతో ఎన్నిసార్లు ఎల్ జి సర్వీస్ వాళ్లను సంప్రదించగా పొంతన లేని సమాధానం చెబుతున్నారని వినియోగదారుడు వెల్లడించాడు. తాను ఫోన్ చేసిన ప్రతిసారి కంపెనీలో బోర్డుల కొరత ఉందని స్టాక్ వచ్చిన వెంటనే తమకు తెలియజేస్తామని లేదంటే ఎప్పటికల్లా స్టాక్ వస్తుందో కనుక్కొని గంటల మీకు అప్డేట్ చేస్తామని నిర్లక్షంగా సమాధానం చెబుతున్నారని వాపోయాడు. ఎల్ జి కంపెనీ కి చెందిన విద్యుత్ వస్తువులు కొనేముందు ఒకటికి రెండుసార్లు ఆలోచించుకోవాలని తనలాగే తొందరపడి ఇబ్బంది పడవద్దు అని వినియోగదారుడు అభిప్రాయపడ్డాడు. వినియోగదారులపై మేనేజర్ బెదిరింపుల పర్వం రిఫ్రిజిరేటర్ కొన్న వినియోగదారుడు సమస్య పరిష్కారానికి కొత్తగూడెం ఎల్ జి సర్వీస్ సెంటర్ మేనేజర్ ని ఫోన్లో సంప్రదించగా పొంతనలేని సమాధానం చెప్పడం కోసం. వినియోదారుడు మేనేజర్ ను మీరు గతంలో మూడు నుంచి ఐదు రోజుల లోపల సమస్య పరిష్కరిస్తామని అడ్వాన్స్ రూపంలో రెండు వేరు తీసుకున్నారుగా , ఇప్పుడు పదకొండు రోజులైనా సమస్య పరిష్కరించలేదని అడగగా మొదట వారం రోజులు పడుతుందని వెంటనే పది రోజులు పడుతుందని పొందలేని సమాధానం చెబుతున్నాడు. వినియోగదారుడు అదేమిటి సార్ అని సంబోధించగా నువ్వు ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో ఏం చేసుకుంటావో చేసుకో కావాలంటే కాల్ సెంటర్ కి ఫోన్ చేసి నా గురించి చెప్పుకో నేనింతే అని బెదిరింపు శైలిలో సమాధానం ఇచ్చాడు. కావాలనే మేనేజర్ వినియోగదాలను ఇబ్బంది పెడుతున్నాడని తెలుస్తోంది. మేనేజర్ పై కంపెనీ యాజమాన్యం చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరుకుంటున్నారు.

